శ్రీమద్భగవద్గీత
(కంఠస్థ పుస్తకము)
వ్యాఖ్యాత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంతులు
కాలు రు. 4-0 పోస్టేజి రు. 0-2-0
ఆంధ్రగ్రంథమాల,
6,7, తంబుశెట్టివీది, మద్రాసు.

ఆంధ్రపత్రిక

317668

శ్రీ రాజరాజేశ్వరి అగరువత్తి
ఫ్యాక్టరీ, అనకాపుత్తూరు
శ్రేష్ఠమైన వాసనగల
జ్యోతిష్మతీ తైలమస్తు లే
టోకుగాను చిల్లరగాను దొరకును
ఎ పొన్నుసామి,
సోల్ సెలింగు ఏజంట్లు,
167, అణ్ణా పిళ్ళ వీధి,
మద్రాసు 1

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 36 No 307 FRIDAY 10th FEBRUARY 1950 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

విజయవాడ రైల్వే స్టేషన్‌లో వంతెనకు రెండువైపులా బుక్కింగు ఆఫీసులు

ఏప్రిల్ నుండి కాకినాడ మీదుగా కలకత్తా రైలు ప్రయాణం

చెన్నపట్నం, ఫిబ్రవరి 8 కలకత్తా మెయిల్ ఏప్రిల్ నుండి సామర్లకోటనుండి కాకినాడవెళ్లి తిరిగి సామ్లకోట వచ్చి నరాసరి ప్రయాణము సాగించగలదని యం యస్ యం జనరల్ మేనేజరు నేడు జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపిరి.

రష్యాపట్ల అమెరికా దృఢ వైఖరే లాభిస్తున్నదట

విధానాన్ని వివరిస్తూ ఎచిసన్ అభిభాషణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 8 అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ఈ వేళ ఇక్కడ మాట్లాడుతూ, అమెరికా ఎల్లప్పుడూ, రష్యాతో సామరస్యం అవలంబించడానికే ప్రయత్నిస్తున్నదని అన్నారు అణుశక్తిని అంతర్జాతీయాధికారం కిందికి తీసుకువచ్చే విషయంలో అమెరికా రష్యాకు కొత్తప్రతిపాదన లేమీ చెయ్యదలచుకోలేదని కూడా డీన్ ఎచిసన్ చెప్పారు.

"డీన్ ఎచిసన్ తాము వారానికి ఒకమారు ఇచ్చే పత్రికా విలేఖరులు ప్రసంగంలో ఈ మాటలుఅన్నారు "అమెరికా వీలయినంతవరకు అన్నివిషయాలలోనూ రష్యాతో సామరస్యం అవలంబించాలని ప్రయత్నిస్తున్నది అయితే వాస్తవ పరిస్థితులపై ఆధారపడిన విషయాలలోనే రష్యాతో సామరస్య విధానం సాధ్యమనీ, రష్యాతో పట్టి ఒడంబడికలు చేసుకున్నంతమాత్రాన ఉపయోగం లేదనీ అమెరికా వారాటికి గ్రహిస్తున్నది."

రష్యాతో చేసుకున్న పట్టి ఒడంబడికలను రష్యా ఏవిధంగాపాటించ లేదో వివరిస్తూ ఎచిసన్ ఇంకా ఇలాగ అన్నారు "రష్యాతో ఎక్కువగా రాజీపడడమే మూర్ఖత్వపడక విధానం అయితే ఈ విధానంలో ధార్ష్ట్యం కనబడితే అది ఏమీ ఉపయోగించడం లేదు దృఢమైన దృక్పథం అవలంబిస్తే అది ఉపయోగిస్తున్నది ప్రపంచంలో ఎక్కడయినా దౌర్బల్య విధానం కన బడితే రష్యా తప్పక అక్కడికి వచ్చి ఏదో కల్లోలం లేవదీస్తున్నది ఇప్పుడు హైడ్రోజన్ బాంబు ఉత్పత్తి చెయ్యడంవల్ల ప్రపంచపరిస్థితుల్లోమార్పేమీ కాలేదు అయితే ఇప్పుడే మనం ఎక్కువ స్థయిర్యం అవలంబించి అతి జాగ్రత్తగా పని చెయ్యవలసిన అవసరం ఏర్పడింది అమెరికా ప్రజానీకం తమ దేశవిధానాలు అతి జాగ్రత్తగా పరిశీలించ గలుగుతున్నారు అల్లాగే రష్యా ప్రజలుకూడా తమదేశ విధానం పరిశీలించగలిగితే అమెరికా అనుకున్న ప్రపంచశాంతి సాధ్యపడుతుంది అయితే శాంతి మార్గం చాలా దీర్ఘంగాను కష్టతరంగాను కనిపిస్తున్నది"

అణుశక్తి విషయంలో మళ్ళీ రష్యాతో సంప్రతింపులు జరిపేయూచన ఏమైనా ఉన్నదా? అని అడుగగా డీన్ ఎచిసన్ క్లుప్తగ సమాధానం చెప్పారు "1946నుంచీ మేము ఈవిషయంలో రష్యాతో సంప్రతింపులు జరుపుతూనే ఉన్నాము చివరికి రష్యా ఈ సంప్రతింపులు జరిపేసంఘంలో పాల్గొనడానికి నిరాకరిస్తూ నిష్క్రమించింది కాని ఈ సంఘంలో ఈ విషయమైన సంప్రతింపులు జరగవచ్చు ఉన్నవి శాంతి స్థాపనకు ప్రయత్నించేటప్పుడు అమెరికా రష్యాప్రభుత్వ స్వభావం కూడా పరిశీలించవలసి ఉన్నది నిర్దిష్ట కార్య విధానాన్ని అనుసరించడమే రష్యా గొప్ప గుణం కొన్ని కార్యప్రణాళికలు ఏర్పరచుకొని రష్యా వాటిని నిర్దిష్ట సమయంలో తప్పక సాధిస్తున్నది మా సోల్కొన్ని ఆదర్శాలను పాశ్చాత్యవిధానాన్ని

(2 వ పేజీ చూడుడు)

ప్రయాణీకుల హాలు నిర్మాణానికి లక్షా 60 వేల రూపాయల అంచనా

ఎం. ఎస్. ఎం. రైల్వేలో కొత్త సౌకర్యాలు:

జనరల్ మేనేజర్ రీడ్ వివరణ

1950-51 లో నెల్లూరు, చీరాల, మంగళగిరి, అనంతపురం, అనకాపల్లి, కాళహస్తి స్టేషన్లపునర్నిర్మాణం

మదరాసు, ఫిబ్రవరి 9 టిక్కెట్లులేకుండా ప్రయాణముచేసే వారిని అరికట్టుటకు ప్రజలు సహకరించవలెనని యం యస్ యం రైల్వే జనరల్ మేనేజరు డబ్ల్యు జి డబ్ల్యు రీడ్ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో విజ్ఞప్తి చేసిరి

నేటి ఉదయం పార్కుటవున్ రైల్వే కార్యాలయములో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశమున చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు పి ఎ ఎఫ్ కోర్నీ, చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎ ఎ రావు, డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజరు బి టి. సింగ్, డిప్యూటీ జనరల్ మేనేజరు, ఇతర రైల్వే ప్రధానఉద్యోగులు పాల్గొనిరి

జనరల్ మేనేజరు రైళ్ళు జాతీయమైన తరువాత సిబ్బందిలో ఉత్సాహము, కార్యతత్పరత హెచ్చయినవనీ తృప్తికరముగా పని చేయుచున్నారనిరి. కమ్యూనిస్టు చిక్కులు ఏవిలా లేవని, బహుశా వుండకూడదని జనరల్ మేనేజరు ఈ సందర్భమున అభిప్రాయము వెలిబుచ్చిరి.

టిక్కెటులేని ప్రయాణమును అరికట్టుటకుతీసుకొనిన చర్యలను వివరించుచూ ఈ సందర్భమున రైల్వే ఏమీ చర్యతీసుకొనలేదని భావించకూడదు కట్టదిట్టమున్నీ చేయబడినవనీ రైల్వేను పెక్షనులగ విభాగించి టిక్కెటుకలెక్టర్లను మార్చి టిక్కెటులేని ప్రయాణీకులను పట్టుటాని దానిని బట్టి కలెక్టర్లపని అజమాయిషీ చేయుచున్నామని తెలిపిరి

రైళ్లు ఆగు స్థలములను పెంచవలెనని కోరికలు అందుచున్నవి. ఇది అంత సుసాధ్యము. వర్తకప్రాధాన్య మున్న సులభముగా నిలుపుదల చేయుచున్నవి లేనియెడల ప్రజల కోరికల ననుసరించిన రైళ్ళనడకకు

అనేక చిక్కులు ఏర్పడునని

సౌకర్యములు

యం యస్ యం రైల్వే కార్యకలాపములు గురించి అందజేసిన సమాచారములో ఇంకా ఇట్లు తెలిపిరి, రైలు పెట్టెలు కిటీలన్నింటికీ పొయఖాలా కిటికీలకుగూడ ఇనుపకడ్డీలు బిగించి రక్షణ ఏర్పాటుచేశారి తలుపుల తాళములు దొంగతనమునా ప్రశంచకుండా అమర్చబడినవని వీలున్నచోట్ల మూడవతరగతి పెట్టెలలో హెచ్చరిక మాటలు అమర్చిరి కర్మాగారమునకు వచ్చిన 8 వ తరగతి పెట్టెల పొయఖాలా విస్తీర్ణము 12 చ అ. లకు పెంచుచున్నారు

పెం 6 గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ పెట్టెలకు మెయిలు ఎక్స్‌ప్రెస్ అప్పర్ తరగతి పెట్టెలకు బయట దీపములు అమర్చిరి. ఇందువలన రైలు ప్లాట్‌ఫారంమీద నిలచివప్పుడు వెల్తురు నిచ్చుటయేగాక, మెల్లిగా నడుచునప్పుడు ప్రవేశించుటకు ప్రయత్నించే దుండగీండ్రను గుర్తించ వీలగును

మరమ్మతు నిమిత్తం కర్మాగారమునకు వచ్చు రెండవతరగతి పెట్టెలన్నింటికీ, మూడవ తరగతి ఆడవాళ్ళ పెట్టెలకు 20 సం॥ముల లోపు నడిచిన సామాన్య 3వ తరగతి పెట్టెలకు పంకాలు అమర్చ బడుచున్నవి కొత్త పెట్టెలన్నిటికీ పంకాలు అమర్చుచున్నారు ఇప్పుడున్న కోచీలలో ఇంతవరకు 160 పంకాలు అమర్చిరి మరి 400పంకాలు ఆర్థిక సంవత్సరాంతములోగ ఏర్పరచబడును.

స్టేషనులలో సౌకర్యములు

ఆదోని, రాయచూర్, మచిలీపట్నం రాణిపేట స్టేషనులకు విద్యుద్దీపములు ఏర్పరచుట పూర్తి అయినది మాలూరు, వైట్‌ఫీల్డు, కృష్ణరాజపురం, లోనంద్, చంద్రగిరి, హిందూపురం, కడప స్టేషనులలో విద్యుద్దీపములు అమర్చబడుచున్నవి ఆర్థిక సంవత్సరాంతమునకు ఈ పని పూర్తికావచ్చును 1950-51 సంవత్సరమునకు మరి 10 స్టేషనులు పొకాల, తిరుత్తణి బళ్లారి, అంబూర్, వరదపేట, ఏలూరు, గుడివాడ, మాచెర్ల, కుప్పం, వైనంబాడి స్టేషనులలో విద్యుత్ ఏర్పాటు వున్నచోట ఫలహార శాలలలోను, విశ్రాంతి శాలలలోను అదనముగా పంకాలు అమర్చబడుచున్నవి

బెజవాడలో ప్రయాణీకులకు విద్యుత్

2 -వ పేజీ చూడుడు

నిజాం కరెన్సీ రద్దు

ఏప్రిల్ 1-న జరగదట

హైద్రాబాదు, ఫిబ్రవరి 8 హైదరాబాదు సంస్థానంలో అమలులోఉన్న పోలీ సికా కరెన్సీని రద్దుచేయటం ఏప్రిల్ ఒకటో తేదీన జరగదనీ, పూర్తిగా రద్దుచేయటానికి ఎల్లా లేదన్నా ఇంకొక మూడు, నాలుగు నెలలు పడుతుందని అధికారవర్గాలద్వారా విశ్వసనీయంగా తెలిసింది స్వ వి.

నిన్నటినుంచి ఆస్ట్రేలియాలో పెట్రోల్ రేషనింగు రద్దు

బ్రిటిష్ ప్రభుత్వాభిప్రాయానికి విరుద్ధంగా ప్రధాని మెంజీస్ నిర్ణయం

కాన్బెరా, ఫిబ్రవరి 8 ఈవేళ అర్ధరాత్రినుంచి ఆస్ట్రేలియాలో పెట్రోలు రేషనింగు ఎత్తివేయబడుతుందని ప్రధానమంత్రి రాబర్టు జి మెంజీస్ నేడొక రేడియో ప్రసంగంలో ప్రకటించాడు రేషనింగును ఎత్తివేస్తే అనలే క్లిష్టంగా వున్న డాలరుపరిస్థితి మరింత విషమించిపోగలదని బ్రిటిష్‌ప్రభుత్వం ఇంతకుపూర్వం అనేక పర్యాయాలు హెచ్చరికలు చేసినా, ఆస్ట్రేలియాప్రభుత్వం వీటిని లెక్కచేయకుండా ఈ నిర్ణయానికి వచ్చింది పెట్రోలు రేషనింగు ఎత్తివేసినట్లు మెంజీస్ ప్రకటించినదే తడవుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆస్ట్రేలియా నిర్ణయంపట్ల ఆందోళన వెల్లడిస్తూ అధికారరీత్యా ఒక ప్రకటన కావించింది

"మెంజీస్ రేడియో ప్రసంగంలో ఇలా చెప్పాడు "ఆస్ట్రేలియాలో రేషనింగును ఎత్తివేస్తే డాలరు పరిస్థితి విషమిస్తుందని ఎంతమాత్రమూ భయపడ నవసరం లేదు సప్లయిలు సరిగా అందవన్న అనుమానానికి కూడా తావులేదు ఆయా విషయాలన్నీ పూర్తిగా పరిశీలించిమీదటనే ప్రభుత్వం తుదినిర్ణయానికి వచ్చింది బ్రిటన్‌తో ఈవిషయమై మేము అధికారికలేఖలు కూడా సమగ్రంగా సంప్రదింపులు జరిపాము ఇదివరకు సంప్రదింపులుగాని, జడిపింపులుగాని ఎవరూ ఎవర్నీ చేసుకోవలసిన అవసరంకలుగ లేదు స్నేహపూరితమైన వాతావరణంలో మాకు సమస్యగా వర్ధిల్లజరిగి పోయినవి డాలరు సమస్య ఆస్ట్రేలియాకు పట్టలేదన కోవడం పొరపాటు కష్టసమయంలో తన మాతృదేశమైన బ్రిటన్‌కు ఆస్ట్రేలియా విడదాడ జాలదు కాని పెట్రోలు సమస్య అన్నిదేశాలలోను ఒక మాదిరి తీవ్రతతో ఉన్నదనుకోవడం పొరపాటు.

బ్రిటను ఆస్ట్రేలియా కోసమ్వేత్తి దేశాలూ డాలరుసమస్య గురించి చాలా శ్రద్ధ తీసుకుంటున్నవి రేషనింగును ఎత్తివేయడంవల్ల డాలరు పరిస్థితి విషమిస్తుందనుకున్నట్లయితే, రేషనింగ్‌ను ఎత్తివేసే బాధ్యత మేకాదు ఆస్ట్రేలియాలో ఉత్పత్తి ఇంకా అభివృద్ధి చెందడానికీ, బ్రిటిష్ కామన్వెల్తులో భాగస్వామిగా ఆస్ట్రేలియా తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించగలందులకూ రేషనింగును ఎత్తివేయడం అవసరమని మేము భావించాము" లిబరల్ - కంట్రీ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు చేసిన వాగ్దానాలలో ఒకటి ఈ విధంగా నెరవేరింది

రేషనింగును ఎత్తివేయడంవల్ల ఆస్ట్రే

(2-వ పేజీ తరువాయి)

కలకత్తానగరంలో ఉద్రిక్త పరిస్థితి

తీవ్రసంఘర్షణ ఫలితంగా సేనలకు పిలుపు

కలకత్తా, ఫిబ్రవరి 9 కలకత్తాలో మణిక్తోలా ప్రాంతమందు ఒక యువకుని శవము మురికి కాల్వలో పడియుండెను ఆ శవముం అచట కనుగొన్నప్పిమ్మట రెండు వర్గములవారు నేడుదయము పరస్పర సంఘర్షణ ప్రారంభించిరి సమీపంలోఉన్న ఒక ఫ్యాక్టరీ ప్రాంతములో అల్లరులు చెలరేగెను ఆ ఫ్యాక్టరీకి నిప్పంటింపబడెను దానికి చేరవలోన్నూ యిల్లు లూటీచేయబడెను మణిక్తోలా గుండా జనసంచార ఎక్కువగా నుండుచోని పోతున్న పడవకు నిప్పంటించబడెను కాని ఫైరు యింజనులు వెంటనే వచ్చి మంటలను ఆర్పివేసెను పోలీసులు కొందరు ఉదయము అక్కడ కాపలాయుండిరి ఇంకా మరి కొందరు పోలీసులు అచటకు పంపబడిరి సాయంకాలము మిలిటరీ పటాలం కూడా పంపబడెను మూడురోజుల వరకు కలకత్తాలో పథలు సమావేశాలు జరుగరాదని 144 సె॥ అమలుపరచబడెను. మణిక్తోలా ప్రాంతంలో 8 రోజులవరకు చీకటి పడిన తర్వాత ఎవ్వరూ వీధులలో నడువరాదని నిషేధింపబడెను గతరాత్రి కొంతమంది కత్తితో పొడవబడిరి కలకత్తానగర యితర ప్రాంతములో రాత్రి సంచారనిషేధము అమలుపరచబడెను నేటి మధ్యాహ్నమునకు పరిస్థితులు అదుపులోనికి వచ్చినవి.

రేషన్ తగ్గింపుకు కేంద్రప్రభుత్వవిముఖత

రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశము

మదరాసు, ఫిబ్రవరి 8 సేకరణను తీవ్రముగా చేసి సాధ్యమైనంత ఎక్కువ ధాన్యములను సేకరించవలెనని కేంద్రప్రభుత్వము రాష్ట్రములకు ఆదేశము పంపినట్లు తెలియుచున్నది

రేషను ప్రమాణమును తగ్గించుటకు కేంద్రప్రభుత్వము విముఖత వెలిబుచ్చుచూ రేషనింగ్‌ను వీలయినంతవరకు పెంచవలెనని సలహా ఇచ్చినట్లు కూడ తెలియుచున్నది ధాన్య సేకరణ, రేషనింగ్ విధానములలో కేంద్రప్రభుత్వ ఆమోదము పొందనిదే మార్పులు చేయకూడదని కూడ తెలిపినట్లు తెలియుచున్నది

బెర్లినుకు రవాణాలు

బెర్లిను, ఫిబ్రవరి 9 నేటి ఉదయం పశ్చిమజర్మనీనుంచి బెర్లినుచేరే రవాణాలు యథాప్రకారం సాగుతున్నవని పశ్చిమ బెర్లిను పోలీసుప్రతినిధి చెప్పాడు

రామరాజ్య పరిషత్తు కొత్త "సత్యాగ్రహం"

చెట్లపైనుండి కేకలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 రామరాజ్య పరిషత్తువారు నేడు క్రొత్తరకమైన సత్యాగ్రహము గావించిరి ఈపరిషత్తుకు చెందిన కొంతమంది సత్యాగ్రహులు ఢిల్లీలోముఖ్య వ్యాపారస్థలమగు చాందీచౌకులో ఒక చెట్టుపైకెక్కి, హిందూధర్మశాస్త్రసంస్కరణ బిల్లుకు, గోవధకు ప్రతికూలముగా నినాదములు గావించిరి పోలీసులు వచ్చి చెట్లెక్కినవారిని అరెస్టుచేసిరి ఇదివరలో కూడ గావించియుండిన సత్యాగ్రహము అధికారులు తమ్మలక్షించునట్లు చేయజాలకపోవుటవల్ల ఈ క్రొత్తరకపు సత్యాగ్రహమునకు తాము గడంగవలసినవారైరని సత్యాగ్రహుల నాయకుడు చెప్పెను

పింగళి వెంకట్రామారెడ్డిగారి ఉనికిపై పాకిస్థాన్ అభూతకల్పన

హైద్రాబాదులో స్వగృహంలోనే భద్రంగా బంధితుడై ఉన్నారని ఢిల్లీప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 మీర్ లాయక్ అలీ మంత్రివర్గంలో ఒకడైన పింగళి వెంకట్రామారెడ్డి ఇప్పటికీ హైదరాబాదులోని స్వగృహంలో నిర్బంధితుడైయే ఉన్నాడనీ, పాకిస్థాన్ పత్రికలు, రేడియో సూచించినట్లు ఢాకాలో లేడనీ ఇక్కడ అధికారరీత్యా తెలిసినది

పింగళి వెంకట్రామారెడ్డి హైదరాబాదు, కాశ్మీరులపై భారత ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఢాకానుండి ప్రకటనలు చేసినట్లు పాకిస్థాన్ ప్రముఖ పత్రికలు కొన్ని గత వెలలోను, ఈ వెలలోను ప్రచారం చేసినవి హైదరాబాదులో కాశ్మీరిక ప్రభుత్వం ఏర్పరచాలని రెడ్డి అన్నట్లు పాకిస్థాన్ రేడియో కూడా ప్రచారం చేసింది ఇందులోని నిజానిజాలు తెలుసుకోవాలని ఇక్కడి అధికారులు వెల్లోడీ గారికి జాబువ్రాయగా రెడ్డి స్వగృహ నిర్బంధంలోనే ఉన్నారని వెల్లోడీ తెలియజేశారు తనకు అందుబట్టబడిన యీ దొంగప్రకటనల సంగతి విని వెంకట్రామారెడ్డి కూడా ఆశ్చర్యపోయాడు "నా ఇంటికి కాపలా పోలీసులు లేకపోయినా సరే నేను ఇక్కడి నించి కదలను" అని అతడు తేలికగా అన్నాడు.

నెల్లూరుజిల్లా మైకా కార్మికుల వేతనాల హెచ్చింపు

లేబర్ కమిషనర్ ద్వారా భారత ప్రభుత్వం సాగించిన కృషి ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 నెల్లూరు జిల్లాలోవున్న అభ్రకంగనులలో పనిచేస్తున్న కార్మికులకు ఇస్తున్న కూలీ ఈ రోజునుంచి రెండురెట్లు మూడురెట్లు అవుతుంది

ఈ గనులలో దాదాపు 10 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు వీరు కొందరు నిపుణులు, కొందరు సామాన్యులు సామాన్యులకు ఇంతకుపూర్వం రోజుకు 9 అణాలు కూలీయున్నూ, నిపుణులకు 12 అణాలు కూలీయున్నూ ఇవ్వడం రివాజుగా వస్తున్నది

ఇక్కడవచ్చిన విషయ మేమిటంటే వీరితరఫున మాట్లాడేందుకు కార్మిక సంఘం అంటూ ఇక్కడలేదు ఆ కారణం చేత భారత ప్రభుత్వంవారే కల్పించుకొనినకు లేబరు కమిషనర్ ద్వారా యజమానులతో వీరి వేతనాలు పెంచే విషయమై సంభాషణలు జరిపించారు. ఈ సంభాషణల సందర్భంలో లేబరు కమిషనర్ చేసిన సూచనలకు అమోదించి కూలీల వేతనాలు పెంచడానికి నిశ్చయించారు

లేబరు కమిషనర్ కృషికి ఫలితంగా ఇప్పుడు పాతాన్న కార్మికుల వేతనం రోజుకు 9 అణాల దగ్గరనుంచి రూపాయి వరకున్నూ, నిపుణుల కూలీ 12 అణాల నుంచి 1-8-0 వరకున్నూ పెరిగింది.

నెల్లూరు జిల్లా గనులలో ఆకుపచ్చ అభ్రకం దొరుకుతుంది సంవత్సరానికి 80 లక్షల రూపాయల అభ్రకం ఇక్కడ ఉత్పత్తి అవుతున్నది

ఇండియాకు బ్రిటన్ స్టర్లింగ్ బాకీలు

30 లక్షల పౌన్లు విడుదల

లండన్, ఫిబ్రవరి 8 తాను ఇండియాకు చెల్లించవలసిన స్టర్లింగ్ బాకీలలో మరొక ముప్పయిలక్షల పౌన్లను విడుదల చేయటానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. కలకత్తా ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ జారీచేస్తున్న డిబెంచర్ల నిలువఖిది

రామరాజ్య పరిషత్తు కొత్త "సత్యాగ్రహం"

చెట్లపైనుండి కేకలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 రామరాజ్య పరిషత్తువారు నేడు క్రొత్తరకమైన సత్యాగ్రహము గావించిరి ఈపరిషత్తుకు చెందిన కొంతమంది సత్యాగ్రహులు ఢిల్లీలోముఖ్య వ్యాపారస్థలమగు చాందీచౌకులో ఒక చెట్టుపైకెక్కి, హిందూధర్మశాస్త్రసంస్కరణ బిల్లుకు, గోవధకు ప్రతికూలముగా నినాదములు గావించిరి పోలీసులు వచ్చి చెట్లెక్కినవారిని అరెస్టుచేసిరి ఇదివరలో కూడ గావించియుండిన సత్యాగ్రహము అధికారులు తమ్మలక్షించునట్లు చేయజాలకపోవుటవల్ల ఈ క్రొత్తరకపు సత్యాగ్రహమునకు తాము గడంగవలసినవారైరని సత్యాగ్రహుల నాయకుడు చెప్పెను

గంటల పంచాంగం

విరోధి సం॥ మాఘ బ॥ అష్టమి
1950 సం॥ ఫిబ్రవరి 10 శుక్రవారం
శు॥అష్టమి వ 11-6 నిరా వ 10-20 వర్జ్యం
వ 2-8 ల 3-40 వ.

బ॥ నవమి ఫిబ్రవరి 11 శనివారం
శు॥ నవమి వ 9-17 అనూ వ 9-12 వర్జ్యం
వ 2-35 ల 4-7 వ.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ మాఘ బ॥ అష్టమి
శుక్రవారం

భారత-పాకిస్థాన్ వ్యాపార సంబంధాలు

పాకిస్థాన్ భారతదేశముతో కుదుర్చుకొనియున్న ఏ ఒడంబడికను పాలించలేదని, ప్రతి ఒడంబడికను భగ్నపరచెనని ఋజువు చేయుటకు భారత ప్రభుత్వము ఉల్లంఘనల సన్నింటిని క్రోడీకరించి ఒక దీర్ఘ శ్వేతపత్రమును ప్రకటింపవలసిన అవసరములేదు. పాకిస్థాన్ దోషి యని నిరూపించుట ఓప్పాటీక మధ్యవర్తులకు కష్టమైన విషయముగాదు. పక్షపాత దృష్టితో విషయములను పరిశీలించువారు భారతప్రభుత్వము వెల్లడించిన శ్వేతపత్రమును పరిశీలించినను, ప్రయోజనము ఉండదు.

కాశ్మీర్ విషయమునగాని, రూపాయి మూలకపు విలువమార్పు విషయమునగాని, కాందిశీకుల ఆస్తి విషయమునగాని, తుదకు పాకిస్థాన్, భారతదేశములు రెంటికి లాభదాయకమైన వాణిజ్య, వస్తు మూలకపు ఒడంబడికల విషయమునను, పాకిస్థాన్ ప్రభుత్వము ఒకే విధమైన వైఖరిని అనుసరించుచున్నది. ప్రతి ఒక్క విషయములోను ముందు మాట తప్పుట, ఒడంబడికల నుల్లంఘించుట జేసి అందుకు బాధ్యతను భారతప్రభుత్వముపై నుంచుట పాకిస్థాన్ కు పరిపాటియైనది. భారత దేశము మొదటినుండి పాకిస్థాన్ యెడల ఎంత సౌమ్యమైన విధానమును అనుసరించుచున్నది, ఎంత అనుకూలమైన వైఖరిని అవలంబించుచున్నది భారతప్రభుత్వము ప్రకటించిన శ్వేతపత్రము స్పష్టముగ ప్రకటించుచున్నది.

పాకిస్థాన్ పూర్వపు ఒప్పందములకు భిన్నముగ జనవసార ఎగుమతులను నిలిపివేసి భారత దేశజనము పరిశ్రమపై దెబ్బతీయవలెనని ప్రయత్నించినతదుపరి భారతప్రభుత్వము పాకిస్థాన్ కు బాగ్గు ఎగుమతులను, పూర్తిగ నిలిపివేయుట జరిగెను. భారత ప్రభుత్వ చర్య ఫలితములు అనుభవమునకు వచ్చిన తదుపరిగాని పాకిస్థాన్ ప్రభుత్వము తన విధానము ఆత్మవినాశకరమని గ్రహింపలేకపోయెను.

జనవసార, బాగ్గు మూలకము విషయమే గాక, రెండు దేశములకు సంబంధించిన వ్యాపార సమస్యలన్నింటి పరిష్కారమునకు అధికారుల సంప్రతింపులు జరుగుట వాంఛనీయమని భారతప్రభుత్వము సూచింపగ, ముందు అట్టి సమావేశము ప్రయోజనకరము గాదని తెలిపి తిరిగి అట్టి సమావేశమునందు పాల్గొనుటకు అంగీకరించెను. భారతప్రభుత్వము పాకిస్థాన్ ఆర్థిక దుస్థితిని స్వీయ ప్రయోజనముల సాధనకు ఎన్నడూ ఉపయోగించుకొనదు. కాని గతములో పాకిస్థాన్ ఒడంబడికల నుల్లంఘించుటవలన కలిగిన నష్టములకు పరిహారమును భారతప్రభుత్వము కోరవలసి యుండును. ఒడంబడికల నుల్లంఘించుట పాకిస్థాన్ కు నష్టదాయకము కాకున్నంతవరకు, నేడు కుదుర్చుకొనిన ఒడంబడికలను రేపు భగ్నము చేయుటకు సందేహించుట లేదు. కనుక భారతప్రభుత్వము తిరిగి వ్యాపార ఒడంబడికలను కుదుర్చుకొను సందర్భమున ఈ విషయములను ముఖ్యముగ గమనింపవలసి యుండును.

భారతదేశంలో అణుశక్తి ఉత్పాదన

త్వరలో ప్రారంభం: పార్లమెంటులో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నేడు పార్లమెంటులో భారత ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ మాట్లాడుతూ త్వరలోనే ఇండియాలో అణుశక్తి ఉత్పాదన సాగుతుందన్నారు. దీనికి అవసరమయే ముడిపదార్థాలు తయారు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నవనీ, కొద్ది సంవత్సరాల కాలంలో చిన్న "పైల్" (అణుశక్తి ఉత్పాదన చేసే కుప్ప) ఏర్పాటు కాగదనీ, ముడిపదార్థాలను తయారు చేసే ఫాక్టరీ ఒక సంవత్సరంలోగా చురుకుగా పని ప్రారంభించగలదనీ, ఇందుకు తోడ్పడగల వివిధ ప్రణాళికలు తిరస్కరింపబడ్డాయనీ, తదితరులు శీఘ్రపాటుతున్నారనీ నెహ్రూ తెలిపారు.

"అమెరికాలో పలు కారణాలు అణుశక్తి ఉత్పాదనకు అవసరమైన ధనం వెచ్చించబడుతుండటం.

ఈ సందర్భంలో ఇతర దేశాలు చేయగల సహాయం గురించి మాట్లాడుతూ నెహ్రూ, ఇండియా ఇతర దేశాలతోనూ, అనేక దేశాలలోని అణుశక్తి కమిషనులతోనూ సంప్రతిస్తున్నదనీ, శాస్త్రజ్ఞులను శిక్షణ నిమిత్తం ఇతర దేశాలకు పంపుతున్నదనీ, ఇతర దేశీయులను పిలిపించవలసి వచ్చినట్లయితే వారికి ఇక్కడికి ఇతర పనులమీద వచ్చే శాస్త్రజ్ఞుల వద్ద సహాయం తీసుకొనబడుతున్నదనీ, ఈ సందర్భంలో ఇండియాకు బ్రిటను ఎట్టి సమాచారము అందజేయలేదనీ, ఏ దేశం కూడ తనకు తెలిసిన రహస్యాలన్నీ వెల్లడించక పోవచ్చుననీ, అట్లా రహస్యాలు వెల్లడించే ఒప్పందాలు కామన్వెల్త్ దేశాల మధ్యగాని యితర దేశాల మధ్యగాని లేవని తెలిపారు.

జెరూసలెమ్ భవిష్యత్తు

సమితి ధర్మకర్తృత్వ సంఘంలో చర్చ

జనీవా, ఫిబ్రవరి 8: జెరూసలెమ్ సమస్య నీటిపై తేలుచు ప్రేలు సిద్ధముగా నున్న మందుగనివంటిదని సిరియా ప్రతినిధి అహమ్మద్ షుకేయిరీ నేడు ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వసంఘములో చెప్పెను. పవిత్రనగరమగు జెరూసలెమ్‌ను మూడు ప్రాంతములుగా విభజించవలెనని సంఘాధ్యక్షుడు రోజర్ గారో గావించిన సూచన జనరల్ ఎసెంబ్లీ తీర్మానోద్దేశ్యమునకు సంపూర్ణముగా విరుద్ధమని ఆయన చెప్పెను.

జెరూసలెమ్‌ను అంతర్జాతీయ నగరముగా చేయుట ఉపద్రవము, అనవసరము అని అమెరికన్ క్రిస్టియన్ పాలస్తీనా కమిషన్ యొక్క నివేదిక నిర్ధారణాధ్యక్ష సంఘాధ్యక్షుడు డా॥ సామ్యూల్ గై ఇన్‌మెన్ చెప్పెను. పవిత్రనగరములు అపవిత్రములైన అంతర్జాతీయములకు క్రీడారంగములైనవని ఆయన చెప్పెను.

గూడ్సు రైళ్లు ఢీకొనుట

మదిరాసు, ఫిబ్రవరి 9: తిరుత్తని-పగరి మధ్య బొంబాయి రైలుమార్గమున నేడు 6 గ, ఎదురెదురుగా వస్తున్న రెండుగుడ్సు రైళ్లు ఢీకొని, పాల్గొనబడ్డ బోర్డుపడినవి. డ్రైవరు, ఫైరుమను గాయపడిరి. మదరాసు విడిచిన బొంబాయి మెయిలు ఆర్కోణంలో నిలచినది.

తూర్పు జర్మనీనుంచి ఇద్దరుమంత్రుల పలాయనం

బెర్లిన్, ఫిబ్రవరి 8: తూ. జర్మనీ ప్రాంతంనుంచి ఇద్దరు మంత్రులు పారిపోయి వ. బెర్లిన్‌లోని క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియను కేంద్ర కార్యాలయంచేరారు. అందులో ఒకడు పార్టీ అనార్డుప మంత్రి. మరొకడు క్రాఫ్ డెవ్టర్లు కార్మికమంత్రి.

కాశ్మీర్ సమస్య

మండలిలో రెండవ నాటి చర్చ

జప్రుల్లా వితండవాదం

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 8: తిరిగి ఈ నాడు భద్రతామండలిలో కాశ్మీర్ తగాదా విచారణ ప్రారంభం కాగానే, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌గారు నిన్న తాము ప్రారంభించిన వితండవాదాన్ని తిరిగి యిలా కొనసాగించారు:

'సైద్ధాంతికంగా కాశ్మీర్‌ను పాకిస్థాన్ కూడుకున్న సాన్నిహిత్యం భారతదేశానికి కాశ్మీర్‌కూ లేదు. కాశ్మీర్ తాలూకు వ్యాపారమంతా పాకిస్థాన్‌లోనూ, పాకిస్థాన్ ద్వారా మాత్రమే జరుగవలసివుంది. ముఖ్యంగా కలప వ్యాపారంమాట తీసుకుంటే కాశ్మీర్ కలపనంతా పాకిస్థాన్‌లోనూ పాకిస్థాన్ ద్వారానూ అమ్ముకోవాలి. కాశ్మీర్ ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో అధికభాగం కలప వ్యాపారంమీదనే ఆధారపడివుంది.

కాశ్మీర్ ఆర్థికస్థాయి యావత్తూ పాకిస్థాన్‌మీద ఆధారపడివుంది.

కాశ్మీర్ గనుక భారతదేశంలో కలిస్తే పాకిస్థాన్ తాలూకు రహదారి సౌకర్యాలన్నీ నిచ్చిన్నమైపోతవి.

కాశ్మీర్ మీదుగా విదేశ దండయాత్ర జరిగితే పాకిస్థాన్‌కు వున్న ప్రమాదం భారతదేశానికి లేదు. ఎందుచేతనంటే పాకిస్థాన్‌కూ, కాశ్మీర్‌కూ మధ్య సుదీర్ఘమైన సరిహద్దువుంది. భారతదేశానికి కాశ్మీర్ కూ సరిహద్దువున్న ప్రాంతమంతా బలమైన పర్వతప్రాంతం అందుచేత అలాంటి ప్రమాదమేదీ రావటానికి వీల్లేదు.

'కాశ్మీర్ భారతదేశంలో కలిసి పాకలవకపోయినా భారతదేశానికి వచ్చే పెద్ద కష్టనష్టాలేమీ లేవు. పాకిస్థాన్‌కుమాత్రం అలాలేదు. పాకిస్థాన్‌నుంచి ప్రవహించే మూడుముఖ్య నదులు కాశ్మీర్ పరిసరాలనుంచాటి ఆంధ్రకి ప్రవహించుతున్నయ్.

'కాశ్మీర్‌కు ఇతరప్రపంచంతో సంబంధమున్న మూడు ప్రధానరహదారులూ, పాకిస్థాన్‌లోనుంచి వున్నయ్.

భారతదేశసేనలు కాశ్మీర్‌ను ఆక్రమించిన అనంతరం భారతదేశం, పశ్చిమతట్టునుంచి జమ్మూకుత్తగా ఒకరోడ్డు వేసింది. కాని కమ్యూ, కాశ్మీర్‌లమధ్య వున్న యీ రోడ్డుభాగం సాధారణ ప్రయాణసౌకర్యాలకు అసంభవం. ఎందుచేతనంటే సంవత్సరంలో 4 మాసాలు యీ ప్రాంతమంతా మంచుతో నిండి వుంటుంది.

'పాకిస్థాన్ ప్రజలూ కాశ్మీర్ ప్రజలూ మతవిషయంగానూ యితరత్రంగానూ కూడా పోదరులు. సాంస్కృతికంగా రెండుదేశాలకూ తేడాలేదు.'

కాశ్మీర్ ప్రజలు కడచిన నూరుసంవత్సరాలనుంచీ కాశ్మీర్ మహారాజా క్రింద వున్నారు. కాని వారికెలాంటి సామరూపాలూలేవు. పాల్గొనగనుక పాకిస్థాన్‌లో చేరితే తక్షణమే వారికందరికీ పెద్దపెద్ద ఉద్యోగాలిస్తాం.

'కాశ్మీర్‌మీద కొండజాతులదాడులు ప్రారంభమైనాయని భారతప్రభుత్వం చెబుతున్నమాట, నేను కాదనటంలేదు, కాని అతీపూర్వమే మహారాజామధ్యనూ ప్రజలమధ్యనూ దెబ్బలాటలు జరుగుతున్నాయన్నమాటను భారతప్రభుత్వం మరుగుపరచటానికి చూస్తున్నది. మహారాజు ప్రజలను అణచివేయటానికి అమలుజరిపిన హింసాకాండ కారణంగానే ఈ కొండజాతుల దండయాత్రలు ప్రారంభమైనై. ఈ అంతరంగిక కల్లోలాల విషయం భారతదేశానికి తెలియని విషయం కాదు.

'తెల్లవారితే కొండజాతులు దాడి ప్రారంభమౌతుందనగా ఆక్రందటి రోజున—అక్టోబర్ 1 వ తేదీన కాశ్మీర్ జాయకుడు షేక్ అబ్దుల్లా ఢిల్లీలో ఇలా ఒక ప్రకటనచేశాడు. కాశ్మీర్ గనుక భారతదేశంలో చేరితే పాకిస్థాన్‌కూ సంపూర్ణంగా దిగ్బంధమై పోతుంది. ఆయన మరో ప్రకటనకూడా చేశారు దాల్లో. "పూంచిలో చాలా కల్లోలంగా వుంది. మహారాజా అమలుజరుపుతున్న తెలివితక్కువ విధానమే యిందుకు కారణం. పాటియాలా, ధరత్ పూర్ లలో జరిగిన సంఘటనలమూలాన అక్కడి ప్రజలు చాలా భయోత్పాతం చెందుతున్నారు." అని తెలియజేశారు.

1947 ఆగస్టు 4 వ తేదీన కాశ్మీర్ మహారాజా ఇలా ప్రకటించారు. "5 వేల మంది దాదాపుగా ఒక సంఘ అరాచకాన్ని లేవదీయటానికి ప్రయత్నించాయ" 'ఇలా అంతరంగిక కల్లోలాలు సాగుతున్నయ్. మహారాజా సైన్యాలు ప్రజలను కొడుతున్నారు. అదిమాని సరిహద్దు యిరువైపులున్న ముస్లిం సోదరులు సహజంగా ఉద్రిక్తులైనారు.

'మహారాజా, ఆయన సైన్యం ప్రజల మీద సెరపిన హింసాకాండ కారణంగా 6 లక్షలమంది ప్రజలు దేశం విడిచి బయటికి పారిపోవలసివచ్చింది. ఇదంతా ఇలా వుండగా అక్టోబర్ పూర్వం యేమీ జరగలేదని భారతదేశం యేవేవో గాథి ప్రకటనలు చేస్తూవుంటుంది.. మాట మాటకీ కొండజాతుల దండయాత్ర లని మాత్రం అంటూవుంటుంది.

"శకలం పాంకేతిక కారణాలు చూపించి సమర్థించితే మినహా, కాశ్మీర్ లో భారతదేశపు ఉనికి యేవిధంగానూ తక్కువ గాదు"— అని భారత దేశపు ప్రసిద్ధ దేశభక్తుడు యం. యస్. రాయ్ వ్రాశారు.

'నిన్నటిదినం మార్గరేట్ బర్కవైట్ గ్రంథంనుంచి రావుగారు ఒకప్రశ్నిస్తాన్ని యెత్తిచూపారు. దాల్లో "ప్రజా ప్రభుత్వం" ఒక రాజ్యాంగ మూ పాయి దానుతయారుచేస్తున్నదని ఉంది. ఆ లేదీనవున్న ఆ "ప్రజా ప్రభుత్వం" ఏదీ? అని అడుగుతున్నాను. సమాధానం చెప్పించండి; నావాదం ఆపి కూర్చుంటాను (కూర్చున్నారు).

"నేను ప్రసంగించవలసిన తరుణం వచ్చినప్పుడు మొత్తంఅన్నిటికీ సమాధానం చెబుతాను" అని రావుగారన్నారు.

తిరిగి పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఇలా యెత్తుచున్నారు:

'కాశ్మీర్‌లో ప్రజామోద స్వీకరణ జరగాలంటే, దేశంలో ఉన్న విదేశీయ సైన్యాలన్నీ ముందు బయటికి వెళ్ళిపోవాలి, ఏపక్షానికీ చెందని నిష్పక్షిత పరిపాలన ఒకటి యేర్పడాలి. విశ్వ రాజ్య సమితి నిర్వహణలోనూ, అజమాయిషీలోనూ ప్రజామోద స్వీకరణ జరగాలి.

'పాకిస్థాన్‌లో ఇప్పుడు 7 లక్షల మంది కాశ్మీర్ ప్రజలు శాంతిశరణులుగా వున్నారు ఎవరు దురాక్రమణదారులైంది, యెవరు విముక్తి ప్రదాతలైంది, యెవరు దౌర్జన్యవాదులైంది తెలియటానికి యీ ఒక్క విషయం చాలు' అన్నారు.

విచారణ రేపటికి తిరిగి వాయిదా పడినది. జప్రుల్లా యిప్పటికన్నా 4 గంటేపు మాట్లాడారు, రేపు తిరిగి ప్రసంగించుతారు.

రష్యా యెడల అమెరికా విధానం

(1-వ పేజి తరువాయి)

అనుసరిస్తున్నది. మొత్తంమీద రష్యా విధానం ప్రపంచ శాంతికీ ఆయా దేశప్రజల స్వాతంత్ర్యానికీ భంగకరమైనది. కల్లోలిత ప్రాంతాలలో కలగజేసుకోవద్దని రష్యాతో వాదించడం వల్ల ప్రయోజనం ఏమీ లేదు. వాస్తవిక పరిస్థితులను విషయాలను ఆధారంచేసుకొని రష్యాతో ఒడంబడిక చేసుకుంటే ప్రయోజనంవున్నది. లేకపోతే ఈ ఒడంబడికల వల్ల అంతగా ప్రయోజనంలేదు. అందుచేతనే అమెరికా, జర్మనీ, జపాను ప్రభుత్వాలను శక్తివంతంగా చెయ్యాలని చూస్తున్నది. అల్లాగే పరోపాపముద్ధరణ ప్రణాళిక, చతుర్సూత్ర ప్రణాళిక ఉపయోగించి ఆయా దేశాలకు సాయపడుతున్నది. దృఢమైనపరిస్థితులు కలిగించి తద్వారా రష్యాతో సామరస్యం సంపాదించడమే మూలాశయము. బెర్లిన్ దిగ్బంధంలోను, గ్రీసు టర్కీలలోను అమెరికా దృఢవిధానంవల్ల రష్యాచేతలలో మార్పుకలిగింది.

చైనాలో దౌర్బల్యం కనబరచడంవల్ల అక్కడ కమ్యూనిస్టులదే పై చెయ్యి అయింది. ప్రపంచంలో అంతటా ఇంకా యుద్ధానంతరం ఏర్పడినదౌర్బల్య పరిస్థితులున్నాయి. ఇల్లాంటిపరిస్థితులు రష్యాకు బాగా ఆకర్షణకల్గించి కల్లోలానికి దారితీస్తున్నాయి.

ఇంకా అతిభయంకరమైన ఆయుధాలు తయారుచేసే అవకాశాలుండడంవల్ల అపాయముంది ఈ ఆయుధాలనుగురించి కంగారుపడుతున్నారు."

సోవియట్ రష్యా విదేశాంగ విధానం

హెర్బర్ట్ మారిసన్ విమర్శ

లండన్, ఫిబ్రవరి 8: బ్రిటిష్ లేబర్ పార్టీ జాయకుడు హెర్బర్టు మారిసన్ గత రాత్రి ఎన్నికలప్రచారము ప్రారంభించెను.

ఆగ్నేయ లండనులో కార్మికులతో కూడిన తన నియోజక వర్గమునందు ఒక ప్రాథమిక పాఠశాలలో ఉపన్యసించుచు మారిసన్ అగాధములకు అంతర్జాతీయ సమస్యల విషయమై యెక్కువగా ప్రస్తావింపక ప్రజలకు సంబంధించిన గృహనిర్మాణసమస్య, ఇండ్లలో జనసమ్మర్దన సమస్య, జీవితఖర్చులు మున్నగువానిని గూర్చి చక్కని, అలంకారయుక్తమైన జ్ఞాపకోక్తి భాషలో మాటాడెను. లేబర్ పార్టీ వారిని గొప్ప మెజారిటీతో పార్లమెంటుకు ఎన్నుకొని పార్టీకి సైతిక విజయము చేకూర్చవలెనని ఆయన విజ్ఞప్తి గావించెను.

సభలో మాట్లాడిన యితరులు తమకు యిండ్లులేవని, ఇండ్లలో జనసమ్మర్దము హెచ్చుగా నున్నదని చెప్పిరి.

సోవియటు యూనియనుతో యిప్పుడు జరుగుచున్న శాంతిక యుద్ధములో లేబర్ పార్టీ వ్యవహారవైఖరి యెట్టిదిగా నుండునని సభలో నొకరు ప్రశ్నించగా రష్యావారు తమ కై దేశపు విధానమును మార్చుకొని, తమవిధానము మారిపట్టునిగూడ పీంచేయెడల లేబర్ పార్టీవారు, ప్రపంచ శాంతికై అపరిమితశాంతముతో రష్యాతో సహకరింతురని మారిసన్ గారనిరి. 'ప్రస్తుతము జరుగుచున్నదానికి బ్రిటిష్ ప్రభుత్వమును తప్పబట్ట వీలు లేదు. అనాలోచితమగు సోవియటు ప్రభుత్వ విధానమే ప్రస్తుతస్థితికి మూలము. రష్యావిధానమువల్ల చాలా అనర్థము, చిక్కులు కలిగినవి' అని మారిసన్ గారనిరి. 'సోవియటు విధానము ఉద్దేశములో పర్యవసించునని మనము ఆశించెదము కాగాక! ఇంకా యుద్ధములు జరుగుట నా కిష్టము లేదు అంతయు సవ్యముగా జరుగునని ఆశించెదము గాక! స్థితిగతులు మారవచ్చును. అది మనకు తెలియదు' అని మారిసన్ గారనిరి.

త్వరలోనే బ్రిటను లేబర్ ప్రభుత్వము క్రింద మార్షల్ పథకము ననుసరించు పనాయను లేకుండ స్వశక్తిపై ఆధారపడగలుగునని, ఈ స్వయం సమృద్ధిని సాధించగలదీ లేబర్ పార్టీయే గాని కాన్సర్వేటివ్ పార్టీ కాదని మారిసన్ గారు చెప్పిరి.

ఆంధ్రప్రాంతంలో అధిక రైల్వే సౌకర్యాలు

(1 వ పేజి తరువాయి)

ద్వారానీటిని శీతలమొనర్చి అందజేయు ఏర్పాటు 1950 మార్చికి పూర్తికాగలదు. ఈపద్ధతి ఉపయోగముగ వుండిన ముఖ్యమైన ఇతర స్టేషనులలోకూడ ఏర్పరచెదరు.

ఈ సంవత్సరము 16 స్టేషనులలో 8 వ తరగతి ప్రయాణీకులు కేటాయింపుటకు అదనపు ఏర్పాట్లు తలపెట్టబడి అందులో 5 స్టేషనులలో పని పూర్తి అయినది. మిగతాచోట్ల పనులు వివిధ దశలలో జరుగుచున్నది. ఈ అదనపు ఏర్పాట్లు ముఖ్యముగా తిరుపతి (తూర్పు) వెల్లూరు (దక్షిణము) గుమ్మిడిపూండి, మునీరాబాద్, బెజవాడ వైనంబాడి, రాణీ పేన్నూరులలో జరుగుచున్నవి.

బెజవాడలో ఓవర్ బ్రిడ్జి మెట్లకు అనుకొని ఇరుప్రక్కల అదనముగా బుకింగ్ ఆఫీసు, ప్రయాణీకుల హాలు కట్టెదరు. ఇందుకు రు. 1,67,000 లు అంచనా వేయబడెను. రాణీ పేన్నూరు, వైనంబాడి స్టేషనుల పునర్నిర్మాణమునకు, అదనపు సౌకర్యములు కల్పించుటకు ఘనూరు రు. 100,000 లు అవుతుంది.

రేణిగుంట ప్లాట్‌ఫారమునకు 200 అడుగుల కప్పు వేయుటకు ఇటీవల మంజూరు అయినది. త్వరలో ఈ పని పూర్తి అవుతుంది. చాల స్టేషనుల ప్లాట్‌ఫారములు కాంక్రీటు చేసి బాగుచేయబడుచున్నవి.

లోండా, సంకేశ్వర్, ఆర్కోణంలోని ప్లస్‌టైపు పాయింటులు మరమ్మతుచేసి చుట్టూ గోడలు నిర్మించి కేటాయించుట జరుగుచున్నవి. ఇందుకు రు. 14,00000 లు అంచనా వేశారు.

30 స్టేషనులలో ఫలహారశాలల నిర్మాణము జరుగుచున్నది. అందులో 5 పూర్తి అయినవి. తిరుపతి (తూర్పు) వెల్లూరులలో కాఫీఆహారశాలలు కొత్తగ నిర్మాణము జరుగుచున్నది. ఆర్కోణం, హుబ్బళ్లి, రాయచూర్, నుల్లూరుపేట, తురి, బిత్రగుంటలలో కూడ కాఫీ ఆహారశాలలు ఏర్పరచబడును.

1950-51 లో రానుకమిటీ శిఫార్సులకు అనుగుణ్యముగా బెజవాడ, రేణిగుంట, గడగ్, బళ్లారి, బత్‌హార్, తెల్లి, దొనకొండ, హిందూపురంలోని కాఫీఆహారశాలల పునర్నిర్మాణము జరుగును.

హుబ్బళ్లి, బెజవాడ, తెనాలి, ఏలూరులలో స్టేషను రోడ్లు కాంక్రీటు చేయబడుచున్నవి. 1950 51లో కాట్పాడి, మచిలీపట్నం, గుంటూరు, బళ్ళారి, నరసారావుపేట, ధార్వారు స్టేషనురోడ్లు కాంక్రీటుకు పూనుకొనెదరు.

తప్పని సరియైనవి తప్ప ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి ఈ రైల్వేల పని తగ్గించబడినది. అయితే ఈ తగ్గింపు ప్రయాణీకులకు సౌకర్యము చేయు కార్యక్రమములకు వర్తించదు ఈ రైల్వే 1949-50లో ఇంగుదిమిత్తం రు 21,00,000 50-51లో రు 36,00,00 లు ఖర్చు చేయ నిశ్చయించి యున్నదనిరి.

మదరాసు ఏరియాలో తిరువత్తియూర్ మోనేగార్ రోడ్ లెవల్ క్రాసింగులకు బదులు ఓవరు బ్రిడ్జీలు కట్టుటకు అలోచనలో వున్నది. ఈ రెండు ప్రతిపాదనలను ఇంకా మదరాసు కాన్సెప్టేమనుపరిశీలించుచున్నది.

రైలుపడ్డకు వచ్చి భోజన పొట్లములను అమ్ముటకు ప్రత్యేకమైన ట్రాలీలు అమర్చబడుచున్నవి. ఈ ట్రాలీలకు రబ్బరు టైరులు అమర్చి, తగలబడగా కీటకములు వాలకుండా జాగ్రత్త తీసుకొనెదరు. ఈ రకము ట్రాలీలు బెజవాడ, గుంటకల్ జోలార్‌పేట, గూడూరు, నూజ్వీడు పేటలకు సప్లయిచేసిరి. తతిమా స్టేషనులకు కూడ సప్లయి చేయుదురు.

తాత్కాలికముగా బెజవాడ, ఆర్కోణము, జోలార్‌పేట, కాట్పాడి, గుంతకల్ హుబ్బళ్లిలో ఓకల్ టైను, కోకో అమ్మకము ఏర్పాటు శాశ్వత మొనర్చబడెను. ఫలహార శాలలో వంటనేర్పుటకు ప్రత్యేకముగా ఒక బోధకుని నియమించిన విషయము ప్రజలకు తెలియకపోవచ్చును.

జరుగుచున్న సంవత్సరములో రెండు బోట్ల రైలు నిలుపుదల ఏర్పాటు చేయబడెను. 1950-51లో అదనముగా 12 బోట్ల రైలును ఆపుచేయు విషయము ఆలోచనలో వున్నది.

కొత్తరకము ఇంజనులు వచ్చిన తరువాత 1949 డిశంబరు 10 నుండి 1,2 కలకత్తా మెయిలు, 3, 4 గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్ 9, B 3 విశాఖపట్నం పాసెంజరు రైళ్ళ వేగము పెంచబడెను. 1950 ఏప్రియల్ 1 నుండి 21, 22 మదరాసు బొంబాయి ఎక్స్‌ప్రెస్, 23, 24 చెంగల్పట్టు మెయిలు 31, 10 మదరాసు వాల్తేరు రైళ్ళ వేగములు పెంచెదరు. నెం. 1, 2 కలకత్తా మెయిలుకు, 3, 4 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు పెట్టెలుకూడా తగిలించవీలగును.

అదనపు రైళ్లు

1949 ఏప్రియల్ 1 నుండి కొద్దిగ అదనపు రైళ్లు నడుచుచున్నవి. కొద్దిగా రైలు మార్గము పొడిగించిరి. రోజుకి అదనముగా బ్రాడ్‌గేజి ప్రధానమార్గములలో 219, శాఖామార్గములలో 169, మీటరుగేజిలో 95 మైళ్లు పెంచబడెను.

శాఖామార్గములలో (సబ్సిడీ) మొదటి తరగతి తీసివేయుట, పీజను టిక్కెట్టు ఛార్జీలను సరళీకరించుటగురించి ఈ రైల్వే, రైల్వేబోర్డువారు ఆలోచించుచున్నారు.

స్పెషల్ రెండవ తరగతి

మూరబారాసు బెజ్జేలో కొన్ని రైళ్ళలో స్పెషల్ రెండవతరగతి డిశంబరు 1 నుండి ప్రారంభించబడెను. ఈ తరగతిలో డిశంబరు 10 వరకు 3000, 30 వరకు 5000 31 వరకు 6000, జనవరి 10 వరకు 7000 20 వరకు 8000 లు ప్రయాణం చేశారి. ఈ అంకెలవల్ల ఈ తరగతి ఎంత ప్రజారంజకమైనదీ తెలియగలదు.

టిక్కెట్టులేని ప్రయాణం

టిక్కెట్టులేని ప్రయాణమును అదుపు చేయుటకు కట్టుదిట్టములుచేశారా ఈ సంవత్సరము 9 నెలలో 3,68,447 కేసులు పట్టుకొనిరి. ఇది గ్రిందట సంవత్సరము అదే కాలమునకు 5% ఎక్కువ. టిక్కెట్టులేని ప్రయాణీకులనుండి రు 7 లక్షల 23 వేలు వసూలుచేయబడెను. గత సంవత్సరము కంటే 16 శాతం ఎక్కువ. అధికే టిక్కెట్టులేకుండా ప్రయాణము చేయువారివలన నెలకు చదువున రు 80,333 లు మొత్తము 1-24% ఆదాయము వుండును. టిక్కెట్టు తనిఖీకులను కంటబడకుండ పరిమ్మరించుటకు కొంతకాలము ముందరాను, ఆర్కోణము, గుంతకల్, గుంటూరులలో గౌరవ మాజిస్ట్రేటు కోర్టులుండెను. బెజవాడ, రేణిగుంటలలోకూడ ఇట్టికోర్టులు ఏర్పరిచిరి. ఇంకా అదనముగా కోర్టులను పెంచుటకు ఆలోచనలో వున్నదనిరి. టిక్కెటు పరిశీలకులను గుర్తించుటకు అవసరములగు చిహ్నములు ఇచ్చిరి.

టికెటులేని ప్రయాణమును అదుపు చేయుటకు ప్రజలు సహకరించవలెను. ఈ సందర్భమున 8 వ తరగతి పెట్టెలలో టిక్కెటులేని ప్రయాణీకులకు రక్షణ ఇవ్వబడదని ప్రయాణీకులకు విజ్ఞప్తి అనుచేయుచున్నామనిరి.

పరిహారములు సత్వరముగా ఇచ్చుటకు ఏర్పాటులు చేయబడినవి. రు 50 లోపు పరిహార క్లయిములను పరిష్కరించుటకు పెద్ద స్టేషనుమాస్టర్లకు అధికార మిచ్చియున్నాము. గత 3 నెలలలో స్టేషను మాస్టర్లు 437 పరిహార క్లయిములను పరిష్కరించిరి. క్లయిముల పరిష్కారమును ఇంకనూ త్వరితమొనర్చుటకు జనవరి 15 నుండి బుక్ చేసినవానికి సంబంధించి రు 5 లలోపు మొత్తము పరిహార క్లయిములను అంగీకరించుకుండుటకు నిశ్చయించబడెను. ఇందువలన క్రమశిక్షణ తగ్గగలదు.

సంధిమేరకు గాను తూర్పుఇండియా రైల్వేవారికి కొన్ని బకాయిలు తంపుటవలన రైళ్లలో రద్దీ ఎక్కువగ నున్నది. ఇది తాత్కాలికము, అబద్ధ తిరిగి రాగానే పరిస్థితి మామూలు అవుతుంది.

ఈ రైల్వేలో రైళ్ళను పెంచుటకు తగినశక్తిలేదు. అర్డరు చేసిన కొత్త ఇంజనులు రాగానే, కొన్ని చేరినవి, కొంత పరిస్థితి బాగుపడవచ్చును. కాని ఇంకా ఇంజనులు చాలవు. ఈ రైల్వేకి 25 డబ్ల్యు. పి. తరగతి బ్రాడ్‌గేజి ఇంజనులు కేటాయించిరి. అందులో 13 పనిచేయుచున్నవి. 12 ఇటీవలే చేరెను. కాని తూర్పుజరుగుచున్నది. మీటరుగేజికి 6 పై. పి. తరగతి ఇంజనులు, గుడ్సుసర్వీసులకు 18 పై. పి. ఇంజనులకు అర్డరు ఇచ్చియున్నాము. వీనిలో 6 పై. పి, 5 పై. పి తరగతి ఇంజనులు గతవారము హార్బరుచేరెను. త్వరలో అవి మార్గమున పెట్టబడును.

రైల్వేబోర్డు 100 బ్రాడ్‌గేజి 3 వ తరగతి పెట్టెలకు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరికి అర్డరుఇచ్చెను. అందులో 17 ఈ రైల్వేకి ఇచ్చెదరు. అందులో 9 వచ్చినవి. వీనిలో 7 గ్రాండ్ ట్రంకు తగిలించి 2 నిల్వలో వుంచియున్నాము. ఈ పెట్టెల సౌకర్యము గురించి ప్రజలకు తెలుసును. ఇదిగాక ఈ రైల్వే కర్మాగారములలో సంవత్సరమునకు 30 బ్రాడ్‌గేజి 20 మీటరుగేజి బోగీలు నిర్మాణమౌతున్నవనిరి.

అన్నవరం పంచాయితీ బోర్డు ఎన్నిక తగాదా

హైకోర్టులో దరఖాస్తు త్రోసివేత

చెన్నపట్నం, ఫిబ్రవరి 9: అన్నవరం పంచాయితీ బోర్డుకు 22-8-49 వ తేదీన ఎన్నికగాంచిన శ్రీయుతులు రామయ్య, మూడ తిరుపతయ్య, తోలాపాటి రాఘవయ్య, మాగంటి గోపాలం, జే. అచ్చన్న, వై. సుబ్బరాయుడు, పి. జీవరత్నం, జి. థామస్ అను వారి సభ్యత్వములను రద్దు చేయవలెనని గాదిరాజు సుబ్బారావు దాఖలుచేసిన దరఖాస్తుమీద తెనాలి జిల్లా మునసబు ఎన్నిక కమిషనరుగా వ్యవహరి

రాష్ట్రాలలో వ్యయ పరిమితం కేంద్ర ఆదేశం

పార్లమెంటులో మత్తయి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యయం పరిమితం చేయడానికి ప్రయత్నించాలని భారత ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటులో ఈ వేళ పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ, శ్రీ బి. ఎస్. మూర్తి లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖా మంత్రి డాక్టరు జాన్ మత్తాయ్ ఇట్లా చెప్పారు:—"పెట్టుబడి వ్యయాన్ని సాధారణ వ్యయాన్ని తాము ఏ పద్ధతిగా తగ్గించి డబ్బు పొదుపు చేయబోతున్నది కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు వివరంగా తెలియజేసింది. వీటిని కరవడిగా పెట్టుగాని రాష్ట్రప్రభుత్వాలు కూడా ఖర్చులు తగ్గించడానికి ప్రయత్నించాలని కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. వివిధరాష్ట్ర ప్రభుత్వాలూ ఈ విజ్ఞప్తిని పాటించినట్లు తెలుస్తున్నది. వచ్చేసంవత్సరపు బడ్జెట్లలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలు వ్యయకర్తవం ఏవిధంగా సాధించింది చైటపడగలదు."

1949-50 బడ్జెట్‌లో చేసిన 40 కోట్ల అదా, 1950-51 లో చేస్తున్న 80 కోట్ల అదా, ఈ రెంటికి మించి ఇంకా ఏమైనా పొదుపు చేస్తున్నారా అన్న ప్రశ్నకు, ఇంతకు మించి ఏమీ చెప్పడానికి వీలు లేదని మత్తాయ్ అన్నాడు.

ఆనరబుల్ వీరారీలాల్: కొంత మొత్తం నిర్దేశించి అధమపక్షం ఆ మాత్రమైనా పొదుపు చేయవలసిందని వివిధరాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం చేసిందా?" అని ప్రశ్నించాడు.

డా॥ మత్తాయ్: రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ విధంగా ఆజ్ఞ చేయడానికి నాకు అధికారం లేదు. నేను చేయగల్గిందల్లా వినయంగా సూచనలు చేయడం మాత్రమే. అంతవరకు నా కర్తవ్యాన్ని నేను నిర్వర్తించుకున్నాను. అని సమాధానమిచ్చారు.

ఫ్రాంక్ ఆంథోనీ: "అనవసర ధన వ్యయానికి కారణభూతమౌతున్న మద్య నిషేధ కార్యక్రమాలను తొందరపడి అమలు జరపవద్దనీ, పిటిషిమయంలో నెమ్మదిగా పోవడం మంచిదనీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చిందా? అని ప్రశ్నించగా, డా॥ మత్తాయ్ దానికి సమాధానం ఇవ్వలేదు. దేనికింద నైనా వ్యయం మంజూరు చేయడానికి ముందు మంత్రులు అనుసరించవలసిన కార్యక్రమాన్ని వివరిస్తూ, మత్తాయ్ ఇలా అన్నాడు: "ప్రతిశాఖకూ ఒక స్థాయి సలహా సంఘం అనుబంధమై ఉంటుంది. ముందు మంత్రులు ఎవరి స్థాయీ సలహా సంఘానికి వారు తమవ్యయ ప్రతిపాదనలను నివేదించవలసి ఉంటుంది; తరువాత ఇది ఆర్థికశాఖ స్థాయీ సంఘం ఎదుట చర్చకు వస్తవి.

పోతఉద్యోగ శాఖలను అభివృద్ధి చేయదలచినప్పుడు ఖర్చు ఒక పరిమితిని దాటి లేనూ కొత్త ఉద్యోగాలు సృష్టించేటప్పుడు ఖర్చుతో నిమిత్తం లేకుండా ప్రతి దాని విషయంలోనూ, ఆర్థికశాఖ స్థాయీ సంఘంతో మంత్రులు సంప్రతింపులు జరిపితీరాలి. వర్తమాన ఉద్యోగ శాఖలను అభివృద్ధి చేయదలచి, దానికింద పునరావృత్తం కానిఖర్చు 5 లక్షలకు మించి పెట్టవలసివస్తేనూ, పునరావృత్తం అయేఖర్చు లక్షకుమించి పెట్టవలసివస్తేను మంత్రులు విధిగా ఆప్రతిపాదనలను ఆర్థిక స్థాయిసంఘానికి నివేదించాలి.

సిద్ధాగారు: 2000 కు పైగా జీతం తీసే ఉద్యోగులను అందర్నీ మంత్రులే ఇష్టానుసారంగా నియమిస్తారా?

డా॥ మత్తాయ్. ఇది ప్రభుత్వం అంతరంగిక వ్యవహారం. దీన్ని గురించి నేను పైకి ఏదీ చెప్పవలసరం లేదు.

డా॥ పి. ఆర్. దేశముఖ్: మన ఆర్థిక వ్యవహారాలు ఇంత దుస్థితిలో ఉండడానికి కారణం ఏమిటో ఇప్పటికి తెలిసింది.

స్పీకరు: అర్థరు! అర్థరు!

ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగులు వారానికి 38½ గంటలు పనిచేస్తారనీ పని గంటలు మార్పుచేయాలా లేదా అన్నది ప్రభుత్వం విచారంలో ఉన్నదనీ, ఉపప్రధాని సర్దార్ పటేలు దేశముఖారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కామత్: ఉద్యోగులు ప్రొలంమాలకుండా సరిగా పని చేస్తున్నదీ లేనిదీ చూడడానికి వారిమీద నిఘా ఏమైనా పెట్టారా?

సర్దార్ పటేలు: పై ఉద్యోగులు అప్పుడు అప్పుడూ వచ్చి తనిఖీ చేసి పోతూ వుంటారు. ఉద్యోగులు పనిచేయకుండా ప్రొలంమాలుతున్నారని ఫిర్యాదు ఇంత వరకు రాలేదు.

ఒక సభ్యుడు: ప్రభుత్వోద్యోగులకు ఈదేశంలో ఉన్నన్ని సెలవులు మరే దేశంలోను లేవు.

సర్దార్ పటేలు: పోల్చి చూడడానికి వాదగ్గర ఇతరదేశాల సెలవుల జాబితాలు లేవు. ఇతరులమాట ఏమైనా మన ఆవసరాలనుబట్టి మనం సెలవులు ఇచ్చుకుంటున్నాము.

మండలిసభ్యుల అర్హతా నియమాలు

ఇండియా సూచనపైచర్చ

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 8: భద్రతా మండలి ప్రతినిధుల అర్హతలనుగురించి మండలినియమావళిలో ఉన్న అంశాలను సవరించాలని భారతప్రతినిధి సర్ బి. ఎన్. రావ్ చేసినసూచనపై భద్రతామండలి నిపుణులకమిటీ నేడు చర్చనుముగించింది. ప్రస్తుతసమయంలో ఏ నిర్ణయము చేయకూడదనీ, అయితే ఇది ప్రధానవిషయం కనుక ఐక్యరాజ్యసమితే దానివిషయమై ఆలోచించటం అవసరమనీ, భద్రతామండలికి సిఫార్సుచేయటానికి ఈ కమిటీ అంగీకరించింది.

భద్రతామండలి సభ్యుల్లో ఎవరిప్రాతినిధ్యమైనా, సవాలుచేయబడితే, మండలి అధ్యక్షులు టెలిగ్రాంద్వారా ఐక్యరాజ్యసమితి సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవాలని సర్ బి. ఎన్. రావ్ సూచించి ఉన్నాడు. దీనివిషయమై కమిటీపైవిధంగా సూచించిఉన్నది.

అయితే మండలి నియమావళిలోని 18 వ సూత్రానికి సర్ రావ్ ప్రతిపాదించిన సవరణమాత్రం కమిటీ ఆమోదించనది. ఈ సవరణననుసరించి, భద్రతా మండలిసభ్యులకు వారివారిదేశాల ప్రతినిధులని నిర్ణయించే అర్హతాపత్రాలను ఆయాదేశాల రాజ్యాంగాధిపతులుకానీ, ప్రధానులుకానీ విదేశాంగమంత్రులుకానీ ఇవ్వాలని సూచించబడినది.

భారతదేశంలోని ఫ్రెంచి భూభాగాల భవిష్యత్తు

ఇంకా ఒప్పందం కుదరలేదని మాలక్ ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 8: భారతదేశము నందలి ఫ్రెంచి భూభాగముల భవిష్యత్తును నిర్ణయించవలసిన పద్ధతి గూర్చి ఫ్రాన్సు భారతదేశములకు యింకను ఒడంబడికకుదరలేదు ఇట్టి ఒడంబడిక కుదురువరకు రిఫరెండమ్ జేదీని సూచించ వీలులేదు. అభ్యర్థి యొక్కరైనను సూచించిన యెడల అదికేవలము ఊహామాత్రమే యైయుండును' అని ఫ్రాంసులో భారతరాయబారి సర్దార్ మాలిక్ గారు, భారతదేశమునందలి ఫ్రెంచి భూభాగముల భవిష్యత్తు విషయమై యిప్పుడు ఫ్రెంచి కాలనీల మంత్రితో రాయబారములు జరుపుచున్నవారు నేడిచ్చట చెప్పిరి.

పుదుచ్చేరీ, కారైకాల్, యానాం మాహేల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుటకు జనవాక్యము గైకొనువిషయమై ఫ్రాంస్ భారతదేశములకు ఒడంబడిక కుదురెనని ఫ్రెంచి ఇండియాను కమిషనరుచెప్పినట్లు మదరాసునుండి వచ్చిన వార్తనుబట్టి ఉదయము ఆయన చదివియుండెను.

'ఖైదీల విడుదల, వోటర్ల పట్టికల సంస్కరణము మున్నగు అన్ని విషయములకు గూర్చి ఉభయ ప్రభుత్వములకు సంపూర్ణమగు ఏకీభావము కుదిరినగాని జనవాక్యమును గైకొనవలసిన అవసరము లేదని మేము తలచుచున్నాము' అని మాలిక్ గారనిరి. జనవాక్యము గైకొనుటకు పూర్వము ప్రజలు స్వేచ్ఛగా, నిర్విరోధముగా, భయపాత విరహితముగా వోటుచేయుటకు అనువగు పరిస్థితులను కల్పించవలెనని ఆయన చెప్పెను.

ఒక ప్రశ్నకు సమాధాన మొసగుచు ఫ్రాన్సు భారతదేశములమధ్య జరుగుచున్న సంభాషణలలో ప్రతిష్టంభన మేర్పడలేదని ఆయన చెప్పెను.

జనవాక్యమును గైకొనుటకు బదులు ఉభయదేశముల రాయబారులు సుహృద్భావముగ రాయబారములు నెరపి ఉభయులకు అంగీకారమగు సూత్రమును కనుగొన్నయెడల సమస్య పరిష్కారము కావచ్చునని ప్యారిస్ జాతీయసభలో ఫ్రెంచి ఇండియా సభ్యుడు శ్రీ లాంబర్ట్ పార్వెస్ గావించిన ప్రకటన విషయమై భారత రాయబారవర్గమునకు సంబంధించిన బృందిమలవారు యెక్కువ శ్రద్ధ వహించుటలేదు.

అంగీకారం కుదిరిందని చాంబియన్ ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 7: ఇండియాలోని ఫ్రెంచివలసలభవిష్యత్‌ను తేల్చు జనవాక్యనిర్ధారణగురించి ఇండియా ప్రభుత్వము ఫ్రెంచిప్రభుత్వములమధ్య అంగీకారము కుదిరిందని ఫ్రెంచిఇండియా కమిషనర్ తెలిపిరి.

ఫ్రెంచి ఇండియా కమిషనర్ జీన్ చాంబియన్ పారిస్‌నుండి నేడు ఇచటికి వచ్చిరి.

జనవాక్యనిర్ధారణ పరిశీలనలు బహుశా ఎప్పుడురాగలరని అడుగగా కొంతమంది త్వరలో రానున్నారని తెలిపిరి.

బ్రిటిష్ ఎన్నికలు

అట్లీ ప్రచారం

లండన్, ఫిబ్రవరి 8: బ్రిటిష్ లేబర్ ప్రధాని క్లెమెంట్ అట్లీ నేటిరాత్రి లండన్‌లో ఎన్నికల ప్రచారాన్ని మంచిబిరుపు మీద ప్రారంభించాడు. తన నూతన నియోజకవర్గమైన వాల్టన్‌స్టో (ఈశాన్య లండన్‌లో) లోని ఈయన ఒక సమావేశంలో ప్రసంగించాడు.

సమావేశానికి చాలమంది ప్రజలు వచ్చారు.

"ఒక విధానాన్ని అనుసరిస్తామనిచెప్పి ఎన్నిక అయిన ప్రభుత్వాలు తరవాత్ల్లోక విధానాన్ని అనుసరించటం పరిపాటి అయినదని చరిత్ర ఉద్ఘాటిస్తున్నందువల్ల ప్రజలకు ప్రజాస్వామిక విధానంమీద విశ్వాసం సడలినది. కాని లేబర్ పార్టీ, తాను ఏ విధానాలను అనుసరిస్తానని వాగ్దానంచేసిందో వాటిని ఆచరణలో పెట్టి, ప్రజలకు తిరిగి ప్రజాస్వామిక విధానంలో విశ్వాసం కలిగించింది." అని ఆయన ప్రసంగించాడు.

లేబర్ ప్రభుత్వంలో లార్డ్ ఛాన్సెలర్ (అత్యున్నత న్యాయోద్యోగి) అయిన లార్డ్ జోవిట్ ఆ సమావేశంలో ప్రసంగిస్తూ, మళ్ళీ లేబర్‌పార్టీ అధికారంలోకి వస్తే అట్లీయే ప్రధాని కాగలడని ప్రకటించాడు.

కన్సర్వేటివ్ విధానం

కన్సర్వేటివ్‌పార్టీ అధికారంలోకి వస్తే విదేశాంగమంత్రి కాగలడని చెప్పవలసిన ప్రముఖుడు ఆంథోనీ ఈడెన్ నేడు ఎన్నికల ప్రచారంలోపం రేడియోలో ఒక ప్రసంగం చేశాడు. ఇతరదేశాలు ఏ రాజకీయ విధానాన్ని అనుసరిస్తున్నా, బ్రిటన్ వాటన్నిటితోనూ మిత్రత్వ సంబంధాలు కలిగి ఉండాలని ఇతడు ఆ ప్రసంగంలో హెచ్చరించాడు. ఈ సూత్రాన్నిపట్టి, 'కామన్వెల్త్‌తో సన్నిహిత సహకారం, పశ్చిమయూరపుతో ఐక్యత, అట్లాంటిక్ రాజ్యాలతో ఐక్యత' అన్న విదేశాంగ విధానాన్ని కన్సర్వేటివ్‌పార్టీ అనుసరిస్తుందని ఆతడు వెల్లడించాడు.

సోవియెట్ బ్రిటిష్ తత్వానికి భిన్నమైనదని ఆతడు విమర్శించాడు.

నామినేషన్లు ప్రారంభం

పార్లమెంటులోని 625 స్థానాలకు నామినేషన్లు నేడు ప్రారంభమయినవి. 1800 మందికిపైగా అభ్యర్థులు నుంచుంటారు. లేబర్‌పార్టీ కన్సర్వేటివ్‌పార్టీ అన్ని స్థానాలకూ, లిబరల్‌పార్టీ దాదాపు 450 స్థానాలకూ, కమ్యూనిస్టుపార్టీ 100 స్థానాలకూ, స్వతంత్రఅభ్యర్థులు 60 స్థానాలకూ పోటీచేస్తారని తెలుస్తున్నది. ఇందులో 100 మందికిపైగా స్త్రీలుఉంటారు.

పార్లమెంటులో స్వామీజీ నామినేషను

నిరాకరిస్తూ సంస్థాన శాఖవారికి లేఖ

సికింద్రాబాదు, ఫిబ్రవరి 8: త్వరలో జరుగనున్నట్లోయే హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ, భారత పార్లమెంటులో తన నామినేషనుకు వ్యతిరేకిస్తూ సంస్థానశాఖవారికి లేఖ వ్రాశారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. తాను తన నామినేషనుకు ఎందుకు అంగీకరించ బోవటం లేదో, కారణ సహితంగా ఆయన వివరించారట.

నిజామాబాద్ పనోళేశానికి ముందొక సారి స్వామీజీ ఢిల్లీ వెడతారనికూడా తెలుస్తున్నది. (యు. ప్రె.)

అస్సాంకు తూర్పు బెంగాల్ నుండి లక్షలాది ముస్లింల వలస

నివారణకు ప్రత్యేక శాసనం: పార్లమెంటులో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: అవాంఛితులైన వలసదార్లను అస్సాంరాష్ట్రం నుంచి తొలగించే విషయంలో గత డిశంబరులో ప్రతిపాదించిన బిల్లును సభివారు ఆలోచించాలని గోపాలస్వామి అయ్యంగారు ఈ వేళ పార్లమెంటుకు విజ్ఞప్తి చేస్తూ ఇలా ప్రకటించారు.

'ఈబిల్లును వెంటనే అంగీకరించటం చాలా అవసరం. దేశవిభజన అనంతరం, అస్సాం రాష్ట్రంలోకి బయటినుంచి జనం తండోపతండాలుగా వచ్చిచేరుతున్నారు. ఇందువల్ల అక్కడి ఆర్థిక పరిస్థితి తారుమారై పోతుందని ప్రజలూ, ప్రభుత్వమూ కూడా ఆందోళన చెందుతున్నారు. అస్సాం ప్రభుత్వం యీ విషయమై 1948 అంతంలోనే కేంద్రప్రభుత్వానికి తెలియజేసింది. అప్పటినుంచీ భారత పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్య మాట్లాడిన సంప్రదింపులు జరిగినై. అదిలో అనుమతిపత్రాల పద్ధతిని అమలు జరిపితే బాగుంటుందేమోనని ఆలోచించాం. దానివల్ల అవసరంకొద్దీ రాకపోకలు జరుపుకోవలసివున్న సజ్జనులందరికీ కూడా యిబ్బందులు కలుగుతాయని తోచింది. రాష్ట్రప్రభుత్వంతో ఆలోచించి ఈ శాసనాన్ని అమలుజరిపితే సరిపోతుందని అనుకున్నాం. ఇందువల్ల ఇతర ప్రదేశాలనుంచి వలస వచ్చిన వారిలో అవాంఛితులైన వారిని మాత్రం బయటికి పంపించివేసే పద్ధతుపాయం వుంటుంది. నిరుటిసంవత్సర మధ్యనికే దాదాపు 2 లక్షల జనంవరకూ తూర్పు పాకిస్థాన్ నుంచి అస్సాంలో ప్రవేశించినట్లు అస్సాం ప్రభుత్వం తెలియజేసింది. అనంతరం నేను పిల్లాంగ్ వెళ్లి స్వయంగా విచారించాను. అప్పటికప్పుడే ఈ సంఖ్య 5 లక్షలవరకూ పెరిగినట్లు తెలిసింది. ఇలా దినదినం పరిస్థితి విషమించుతున్నది. వెంటనే తగినచర్యలు తీసుకోవలసిన అవసరమున్నది.

'ఇది విదేశాల ప్రజలకు సంబంధించిన విషయం గనుక ఈ శాసనమైన యావత్తు అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే వుంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ క్రింద రాష్ట్రంలోని అధికారులే, ఈ కార్యక్రమాన్ని నిర్వహించుతూ వుంటారు. కేంద్రప్రభుత్వం జాగ్రత్తగా విచారించి అనుమతినిచ్చిన అనంతరమే యే వ్యక్తినైనా బయటికి పంపటం జరుగుతుంది. ఈ శాసనాన్ని ధిక్కరించి ప్రవర్తించినవారికి 8 సంవత్సరముల వరకూ జైదుగాని, లేక జైదూ జరిమానా రెండూగాని విధించటం జరుగుతుంది.

'తూర్పు పాకిస్థానులో జరుగుతున్న కల్లోలాల ఫలితంగా ఇక్కడ తలదాచుకోవచ్చే కొందరికుల మీద యీ బిల్లును వర్తింపచేయం. భారతదేశపు ప్రయోజనాలకు భంగకారులు అనితోచిన వారిమీద మాత్రమే ఈశాసనాన్ని ప్రయోగించటం జరుగుతుంది' అన్నారు. ఈ బిల్లు మీద ప్రారంభమైన చర్చలో సర్దార్ భూపేంద్రసింగ్ మన్ ప్రసంగించుతూ యీ అధికారాలను బలహీనంగా వున్న అస్సాం ప్రభుత్వానికి మారుగా కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు.

రోహిణీకుమార్ చౌదరి ప్రసంగించుతూ ఆరకం మనుష్యులకు ఆశ్రయ మిచ్చిన వారిని కూడా శిక్షించాలన్నారు.

"ఇదంతా, అస్సాంలో కల్లోలాన్ని రెచ్చగొట్టడానికి పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నం. ఇంతకాలంనుంచీ ఇలాంటి దుశ్చర్యసాగుతూవుంటే చూస్తూ ఎందుకు ఉపేక్షించారు" అని విశ్వబంధుగారు అడిగారు.

కాంగ్రెస్ సంస్థ నియమావళి కట్టుదిట్టం

ఉదారసూత్రాలు దుర్వినియోగం కాకుండా ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: 3 కోట్ల సభ్యత్వంగల కాంగ్రెసు సంస్థయొక్క నియమావళిలో గల ఉదారసూత్రాలను సభ్యులు దుర్వినియోగపరిచే అవకాశంలేకుండా తగిన కట్టుదిట్టాలను చేసే విషయమై అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఈనెల 18 వ తేదీన ఇక్కడ సమావేశమైనప్పుడు చర్చిస్తుంది. కాంగ్రెసుసంస్థకు పునాదుల వలె ఉన్న గ్రామకాంగ్రెస్ పంచాయతీల ఎన్నిక నియమాలను సంస్కరించవలెనని, ఈ సమావేశ కార్యక్రమంలో ఒక ప్రతిపాదన ఉన్నది.

ఈసమావేశానికి 350 మంది సభ్యులు వస్తారని భావించబడుతున్నది. కాలంగణాలవంటి పేరుతో 'ఉత్తుత్తి' సభ్యులను చేర్చే క్రమాన్నీ, యితర వర్గాల కాంగ్రెస్‌లోకి ప్రవేశించే క్రమాన్నీ నివారించటానికై ప్రస్తుత నియమావళి 1948 లో తయారుచేయబడినది. కాని ఈ నియమావళి "డబ్బు ఖర్చుపెట్టి కాంగ్రెస్ సంస్థను వ్యక్తులుచేతికిందికి తెచ్చుకునే క్రమాదం" ని తొలగించటానికి చాలదనీ, అర్హతాసభ్యులకు యావత్తు కాంగ్రెస్ అధికారసంఘాలనూ ఎన్నుకునే అవకాశం వచ్చినదనీ చెప్పబడుతున్నది.

పెద్ద దగా!

అఖిలభారత కాంగ్రెస్ సంఘకార్యాలయానికి వస్తున్న వార్తలనుపట్టి, యిప్పటివరకూ అర్హతా సభ్యులుగా చేర్పబడ్డవారిలో పదోవంతుకూడా యథార్థ సభ్యులు కారని తెలుస్తున్నది. అర్హతా సభ్యులుగా చేర్పబడిన వారిసంఖ్య లక్షల్లో ఉండుటవల్ల అర్హత పరిశీలన సంఘాలపని కష్టతరమైపోతున్నది.

అర్హతాసభ్యుల వోటింగ్ రద్దా?

ఈ నెలాఖరులోగా పూర్తి కావలసి ఉన్న గ్రామ కాంగ్రెస్ పంచాయతీల ఎన్నికలు న్యాయంగా జరిగేట్లు చేసే నిమిత్తం, అర్హతా సభ్యులకు అధీన కాంగ్రెస్ సంఘాలను ఎన్నుకునే హక్కును తొలగిస్తూ అఖిల భారత కాంగ్రెస్ ఒక తీర్మానం చేయవచ్చునని భావించబడుతున్నది ఇది ఆమోదించబడితే, అధీన కాంగ్రెస్ సంఘాలన్నింటినీ, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలనూ, అఖిల భారత మహాసభ ప్రతినిధులనూ ఎన్నుకునే హక్కు గ్రామ 'పంచాయితీ' లకు మాత్రమే ఉంటుంది. అయితే అర్హతా సభ్యులకు కాంగ్రెస్ సంఘాల ఎన్నికలలో పోటీ చేసే హక్కుమాత్రం ఉంటుంది.

ఈతరువ సమావేశంలో అనధికారతీర్మానాలు చర్చించబడవని తెలుస్తున్నది.

వీత్నెస్ సైన్యాల యుద్ధ సన్నాహాలు

సింగపూర్, ఫిబ్రవరి 7: వీత్నామ్‌లో ఫ్రెంచి సైన్యాలమీద పెద్దఎత్తున ఎదురుదాడి జరపడానికి హోచిమిన్ ప్రభుత్వం పథకాలు వేసిందని వీత్మిన్ రేడియో ఈ వేళ ప్రకటించింది. "రష్యా సైనికులు వీత్మిన్ ప్రభుత్వాన్ని గుర్తించినవి. ఫ్రెంచివారిపై మేము చేస్తున్న యుద్ధ సన్నాహాలకు దీనివల్ల తప్పకుండా ప్రోద్బలం లభించగలదు. మేము నడుపుతున్న స్వాతంత్ర్యోద్యమంపట్ల పైన జెప్పిన రెండు రాజ్యాలేగాక, ఇంకా అనేక దేశాలుకూడా సానుభూతి ప్రదర్శించినవి.

ఇండోచైనా స్వాతంత్ర్యోద్యమానికీ, పీడితప్రజల దాస్య విమోచనానికీ ఈ విధంగా ప్రోత్సాహ ప్రోద్బలాలు లభించడం ఎంతైనా తగిఉన్నది అన్నాం జాతీయవాదులు సాగిస్తున్న రాష్ట్రంలోని కోలాన్ పట్టణంమీద దాడిచేశారనివీత్మిన్ రేడియో ప్రకటించినవార్త అసత్యమని ఫ్రెంచిఉద్యోగులు ప్రకటించారు

పాకిస్థాన్ యాత్రీకులకు గాంధి గ్రంథ బహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఇచ్చట జరుగుచున్న హజ్ నిజాముద్దీన్ ఉరుసుకు వచ్చిన నూరుమంది పాకిస్థాన్ యాత్రీకుల నాయకునికి గాంధిమహాత్ముడు తనహత్యకు పూర్వము ఢిల్లీలో ప్రార్థనసభలలో గానించియుండిన ఉపన్యాసముల సంపుటి నొకదానిని సమర్పించిరి. భారత్-పాకిస్థాన్ సుహృద్భావ సంఘ కార్యదర్శి శ్రీ ధ్యత్తు ముఖర్జీ గారు దానిని సమర్పించిరి. ఈ పాకిస్థానీలకు ఆయన విందుగూడా చేసెను. పవోయి పునరుద్ధరణ శాఖమంత్రి మోహన్‌లాల్ కాన్గా ప్రభృతులు ఈ సభకు విచ్చేసిరి.

యాత్రీకుల నాయకుడు పీర్ అబ్దుల్ రషీద్ గ్రంథమును స్వీకరించుచు పాకిస్థాన్ భారతదేశముల భవిష్యత్తు ఉజ్వలముగా నుండునని తత్ఫలితముగా ఉభయ దేశములకు శాశ్వతమైన మిత్రత్వము, మతసామరస్యము యేర్పడునని ఆశించిరి. ఉభయ దేశములమధ్య నిర్విరోధముగా ప్రయాణము చేయుటకు యెప్కువ సౌకర్యము లుండవలెనని ఆయనకోరెను. ఈ దేశమునకువచ్చు ఆంగ్లేయులు స్వేచ్ఛగా ప్రయాణము చేయగలిగియుండ భారతీయులు ఏగడ్డలోపుట్టినో ఆ గడ్డలోనే పుట్టిన తమకు అట్టి అవకాశము లేకపోవుటకు ఆయన చింతించెను.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 9:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డు తొమ్మ సిల్వుటాప్సుతోపాటు రు. 76-8-0 పెట్లా బంగారు తులం 118-8-0 మాసబంగారు 116-12-0 సీమవెండి తులం 100 8 (రెడి) 185-12-0 వెండి తులం 1-8 1-14-6.

వేరుసెనగ: (531 కా 1-8 ఎప్పుకోస్తాగిడ్డంగులు) పెంపీన్ (సిల్వుటాప్సుతో పాటు) బస్తారు రు. 183, 184 వేరుసెనగనూనె ఎస్టేలర్ (వివరేజ) టిలో 8% యఫ్. యఫ్. ఎ రూ. 373-0-0 కొబ్బరినూనె (87 శాతాన్ల గల డక్సా) ఒకటికి కొచ్చిన్ క్వింటాల్. రు. 39-12-9

ఆముదం

కాండి 500 పౌనులంగలది రు. 270 280

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 8:

మార్చి	31.57/31.59	మే	31.63/31.69
జూలై	31.17/31 19	అక్టోబరు	29 31/29.31
డిశంబరు	29.21/29.22	మార్చి	29.18/29.19
మే	29.08	బిడ్	29 10
అస్కడ్	28.46	బిడ్	28.49
అస్కడ్.			

మిడ్లింగ్	తోజరు	32 50
మార్చి	(గరిష్టధర)	31.60
	(కనిష్ట ధర)	31.45

మార్చివాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	31 49
నిన్న		31 39
,, ముగింపు	వెల	31 57
నిన్న		31 46

క్రీడారంగం

ఫిలిప్పీన్స్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో మానిస్ & వైస్ గెలుపు

మనీలా, ఫిబ్రవరి 8: ఫిలిప్పీన్స్ నేషనల్ ఓపెన్ ఛాంపియన్‌షిప్స్ తొలూకు మిక్స్‌డ్ డబుల్స్‌ఫైనల్‌లో మానిస్ అండ్ వైస్ 6-0, 6-4 తో ఆంపాన్ & డెనిడీరాలను ఓడించారు.

నేడు పురుషుల సింగిల్స్ పోటీలు ప్రారంభమైనవి. మొదటి రౌండులో భారతదేశంనుంచి వచ్చిన సుమంత మిశ్రా ఫిలిప్పీన్స్ ఆటగాడు మారిఫోస్కిని 6-0, 6-1 తోను, దిలీప్‌బోస్ ఫిలిప్పీన్సుకు చెందిన వింటర్‌నిట్జ్‌ని 6-0, 6-0 తోను గెలిచారు. ఆస్ట్రేలియా ఆటగాడు హెచ్. వైస్ ఫిలిప్పీన్స్‌ఆటగాడు ఫెడరికో డైరోను 6-1, 6-1 తోను, స్పెయినునుంచివచ్చిన పెడ్రోమానిస్, స్థానిక ఆటగాడు కాంఆంగ్‌ను 6-3, 6-2 తోను ఫిలిప్పీన్సుకుచెందిన సి. కార్మోనా ఈదేశానికే చెందిన పాలిస్‌టాన్‌ను 6-1, 4-6, 6-2 తోను, రేమండో డైరో పసేదాను 6-3, 6-1 తోనూ గెలిచారు. ఆంపాన్‌కు వాకోవర్ వచ్చింది.

ఇండియా క్రికెట్‌క్లబ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్

బొంబాయి, ఫిబ్రవరి 8: ఇండియా క్రికెట్ క్లబ్బు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 18 నుంచి ఇక్కడ జరుగనున్నవి. అమెరికా దేశస్థులు గస్సీమొరాన్, పి. సి. టాడ్, వెస్టర్న్ ఇండియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పొందిన వి. సెర్నిక్, ఇండియా ఆటగాళ్ళు నరేంద్రజాఫ్, నరేష్‌కుమార్, జి.వసంత్, కె. బి. మదన్, మిస్. లీలాదయాల్, మిస్. ఎల్. వుడ్‌బ్రిడ్జి. మిస్. పి. ఖన్నా ఈ పోటీలలో పాల్గొంటారు. బెల్జియం దేశస్థులు ఫిలిప్పీ వాన్డర్, జాక్‌పెటైన్, జాక్ వాండిడైన్‌లనుకూడా ఆహ్వానించడమైనది.

బొంబాయి స్త్రీల టెన్నిస్ పోటీలు

స్త్రీల సింగిల్స్ ఫైనల్‌లో ప్రమీలా ఖన్నా గెలుపు

బొంబాయి, ఫిబ్రవరి 8: ప్రిన్సెస్ విక్టోరియా మేరీ పుమెన్స్ టెన్నిస్ టోర్నమెంటు సింగిల్స్, డబుల్స్ ఫైనల్ పోటీలు నేడు జరిగినవి.

సింగిల్స్‌లో, భారతస్త్రీ ఆటగాళ్ళలో రెండవస్థానం వహిస్తున్న మిస్. ప్రమీలాఖన్నా 6-1, 6-0 తో మిస్. లారావుడ్ బ్రిడ్జిను గెలిచెను.

డబుల్స్‌లో మిస్. వుడ్‌బ్రిడ్జి అండు మిస్. లక్ష్మీ మర్చెంట్ 6-1, 3-6, 6-1 తో మిస్. ఖన్నా అండు మిసెస్. జయకానియాలను ఓడించారు.

సౌత్ జోన్ క్రికెట్ మాచ్‌కి ఏర్పాట్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 8: సౌత్ జోన్‌కు కామన్వెల్తు క్రికెట్ టీముకు 10-వ తేదీ నుంచీ బాలంగరులో జరుగనున్న మాచ్‌కి, హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌వారు, అవుసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. ఈ మాచ్ చూడడానికి దాదాపు 15,000 మంది ప్రేక్షకులు హాజరవుతారని అంచనా వేశారు.

కామన్వెల్తు టీమువారు నేడు బొంబయినుంచి ఇక్కడికి వచ్చారు. వారి టీమునుంచి మాచ్‌లో ఎవరెవరు పాల్గొంటారో రేపు వెల్లడి అవుతుంది.

సౌత్ జోన్ తరపున ఆడేవారిలో భరత్‌చంద్ కాలిమడమకు ఇటీవల దెబ్బ తగిలినందున అతను మాచ్‌లో పాల్గొనడని తెలియవచ్చింది. సి. ఆర్. రంగాచారి పాల్గొనడని ఇదివరకే తెలిసింది. పోతే మిగతా 12 మందిలోనే 11 మందిని ఎంచవలసివుంది. మద్రాస్ ఆటగాడు కన్నాయిరంను ఎంచుతారో, మైసూరు ఆటగాడు ఆదిశేషను ఎంచుతారో తేలవలసివుంది. కాబట్టి సౌత్ జోన్ టీములో ఈ దిసవ వారుంటారు.

ఇ. బి. ఐబరా (కెప్టెన్), పి. ఆర్. శ్యామసుందర్, కె. ఎస్. కన్నన్, బి. సి. అల్వా, సి. జె. రామదేవ్, గోపి నాయుడు, కేసరి, గులాం అహ్మద్, ఎ. కె. పారంగపాణి, నిజాంయార్

బాధ భయములేని నూతన ఇంజక్షనులను ప్రవేశపెట్టిన డాక్టరు మూర్తిరాజుగారు
బి. యస్‌సి. (లండన్) యం. డి. హెచ్.
తణుకు.

ప్రకటన

బొపట్లతాలూకా రొంపేరు డ్రెయినుకు ఉత్తరపు పరిహద్దున రెండు ఫర్లాంగులనుండి ఆరు ఫర్లాంగుల పరిమితిలోని భూములలో (సుమారు 7000 యకరములు) రాజకీయ బాధితులకు మంజూరు చేయవచ్చునని గవర్నమెంటువారు వుత్తర్వులు యిచ్చినారు. ఇదివరలో ఇతర గ్రామములలోని భూములకు దరఖాస్తుచేసి యుండి ఇప్పుడు అందుకు బదులుగా రొంపేరు భూములు కావలయునను వారున్నూ తమ దరఖాస్తులలో భూముల వివరములు ఉదహరించని వారున్నూ తాముచేసిన దరఖాస్తులతాలూకు భూములు ఇచ్చుటకు వీలులేదని వుత్తర్వులు ఇవ్వబడినవారున్నూ, పైన ఉదహరింపబడిన రొంపేరు భూములు కావలయునని కోరుకొనేయెడల దరఖాస్తులు 1950-వ సంవత్సరం ఫిబ్రవరి 25-వ తేదీలోపల శ్రీ గుంటూరు జిల్లా కలెక్టరుదారికి చేరునట్లు పంపుకొనవచ్చును

ఎన్ కనకసుందరం,
3-2-50 కలెక్టరు, గుంటూరు.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
ఎం. అండ్ ఎస్ ఎం రైల్వే
శాఖాహారపు రిఫ్రెషుమెంటు రూములకు 1950-వ సం॥ మార్చినుండి ఆరు నెలలవరకు, రిఫైను చేయబడిన వేరుశనగ నూనె సప్లయి చేయుటకు దిగువ తెలిపిన మూడిరిగా మూహర్ స్క్రయిబ్ చేసి, సీలు వేసిన కవర్లలో టెండర్లు 24-2-1950 తేది సాయంత్రము 3 గంటలవరకు చీఫ్ కమర్షియల్ మేనేజరుగారికి చేరుబడుచున్నవి

సరుకు. { టెండరుమీద నూహర్ స్క్రయిబ్ చేయవలసినది

రిఫైన్ చేసిన వేరుశనగ నూనె { "RR 3182/V-Tender for the supply of Refined Groundnut Oil"

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను ఫారము ఖరీదు రు 1/- (వాపసు చేయబడదు) మద్రాసు, పోర్టు టౌన్‌లోని యీ రైల్వే పే-మాస్టరు & కాషియరుకు మణీయార్డరుద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని చెల్లించవలెను

టెండరు సొమ్ము పే-మాస్టర్ అండ్ కాషియరుకు చేరిన తరువాత పసలుకి సంబంధించిన షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారము పంపబడును 16-2-1950 తేది సాయంత్రం 3 గంటల తరువాత ఫారములు అమ్మబడవు

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
6-2-1950 మద్రాసు

కావలెను

మా సెంట్రిఫ్యూగల్ పంపులు బోరింగుబావుల పంపులు పంపు పిట్టింగులు మెకానిక్కుల వైసులు బావులగిలకలు ఏ బొయ్యిలు. ఇతర యింటివస్తువులు, వ్యవసాయ పనిముట్లు మొదలైనవాటికి ఆంధ్ర, రాయలసీమ, తమిళనాడు (మద్రాసు నిటితప్ప)లలో వివిధ జిల్లాలలోను, మైసూరుస్టేటులోను, కమీషన్ పద్ధతిమీద పనిచేయుటకు చురుకుదనము గల కొందరు ఏజంట్లు కావలెను. అర్డర్లు సంపాదించు పనిలో అనుభవమున్నవారే దరఖాస్తులు పంపవలెను. ఉపసంపాదనగా పనిచేసినను అభ్యంతరము లేదు. వివరములకు :

KUMAR INDUSTRIES,
Engineers & Founders,
Edathara P. O., S. Malabar.

"నే నీదేశస్తుడను"

బాలో విదేశపు రక్తం ఏమీ లేదు. నాశక్తి అందరకూ తెలిపేందుకు అందరకూ అందుబాటుగా అందరిలోనూ అన్నిచోట్లా ఉంటున్నాను. నన్ను తీసుకు వెళ్లండి మీ యింటికి. మీ పిల్లలను ఆడిస్తాను నవ్విస్తాను. శరీరబలమూ బుద్ధిబలమూ గల వారినిగా చేస్తాను. ఇకనూ పొరుగూ మీ బిడ్డలను జూచి మురిసేటట్టు చేస్తాను. ఈనాడే మీ పిల్లలకూ నాకూ స్నేహాన్ని కలగజేయ గోరుచున్నాను.

ఇట్లు,
జె. డబ్ల్యు. డిపోవారి గ్రైప్ టానిక్,
వర్తకులకు విక్రయదారులు :
వి. యస్. నారాయణస్వామి H O కాకినాడ.

కార్పొరేషను పన్నులు

హెచ్చింపరాదని కౌన్సిలు తీర్మానం

మదరాసు, ఫిబ్రవరి 8: మదరాసు కార్పొరేషను కౌన్సిలు నిన్న సాయంకాలం మేయరు పి. వి. చెరియను, అధ్యక్షతను సమావేశమయినపుడు ఇండ్లపన్నులు హెచ్చించాలను కమిషనరు సూచన, దీర్ఘ చర్చానంతరం నిరాకరించబడెను. రూ. 1000 పాలురాబడి విలువగల ఆస్తులపై పన్నుపెంచాలని, అందువల్ల మొత్తం రూ. 8 లక్షలు రాగలదని కమిషనరు సూచించెను. రాబడి పెంచనిది నివాసులకు అన్నిసౌకర్యములు చేకూర్చలేమని రి. ప్రభుత్వ ఆస్థులపై పన్నువిధించినచో రూ. 8 లక్షలు రాగలదని ఇబ్రహీంగారనిరి. కమిషనరు సూచన అంగీకరించాలను తీర్మానము ఓటునకు పెట్టగా 17 గురు అనుకూలంగాను, 27 గురు ప్రతికూలంగాను ఓటుచేయుటచే నిరాకరించబడెను.

పముద్రతీరాన గాంధి స్తూపం నిర్మించుటకు, గాంధి స్మారకనిధి రూ. 50,000 లలో 5000 ప్రత్యేకించాలని తీర్మానించబడెను.

రిపబ్లికు దినమున రిపబ్లికు భవనం అలంకరణ చక్కగ చేసినందుకు కమిషనరుని అభినందించుచు మేయరు లేఖ వ్రాసినందున వేరే తీర్మానం చేయనవసరం లేదని మేయరు తెలిపెను.

విద్యాశాఖాధికారి ఎన్. డి. సుందరవడివేలుగారు, మరో 2 సంలు ఆ ఉద్యోగమునకు దుండుటకు అంగీకరించబడెను.

కాశ్మీరు ప్రధాని షేక్ అబ్దుల్లాగారు మదరాసు వచ్చినపుడు కార్పొరేషను సన్మాన మొసంగుటకు తీర్మానించబడెను.

దేవాలయం విషయమై ప్రభుత్వ ఉత్తరువు రద్దుకు దావా

చెన్నపట్నం, ఫిబ్రవరి 7: సెల్లూరులో గల శ్రీ కాశీవిశ్వనాథ దేవాలయము మదరాసు ధర్మదాయముల చట్టము ప్రకారం పబ్లిక్ దేవాలయమని ప్రకటిస్తూ మదరాసు ప్రభుత్వం చేసిన ఉత్తరువును రద్దుపరచవలెనని శ్రీ వెంకటగిరిరాజావారి తరపున మదరాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి న్యా॥ సోమసుందరంగార్లవద్ద దరఖాస్తు దాఖలుచేయబడెను.

పై దేవాలయము 1760 సంవత్సరములో సొంత కుటుంబారాధనకు ఉద్దేశింపబడియిలవేల్పుగా పూజించేనిమిత్తం నిర్మించి పోషింపబడినదనియు అదిప్రైవేటు ఆలయమనియు సెల్లూరు జిల్లాకోర్టులో వెనుక 1939 లో యీ దేవాలయము ప్రైవేటు దేవాలయమని నొక్కబడిన తీర్పుకూడా నున్నదనియు శ్రీ వెంకటగిరిరాజాగారు తెలుపుతూ హరిజనుల ప్రవేశార్థము యీ దేవాలయమును పబ్లిక్ ఆలయముగా ప్రకటించుచూ సెల్లూరుజిల్లా కలెక్టరు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తరవు న్యాయపక్కుతమైనది కాదనియు ఆ వుత్తరవు అమలు కాకుండా చేయవలెననియు పిటిషనునందు కోరిరి. ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ సోమసుందరంగార్లు పై దరఖాస్తును దాఖలు చేసుకొని ప్రభుత్వానికి నోటీసు నొసగిరి. నోటీసుకు బదులు తెలుపుకొనుటకు రెండు వారాల వ్యవధి నివ్వబడెను.

శ్రీ వేదాంతాచారి, శ్రీ యస్. శేషగిరేంద్రనాయుడుగార్లు దరఖాస్తుదారుని తరపున వాదించిరి

స్థానిక సంస్థల ఆర్థిక విచారణసంఘం

మదరాసు, ఫిబ్రవరి 7: ఇండియా ప్రభుత్వము నియమించిన స్థానికసంస్థల ఆర్థిక విచారణ సంఘము సెక్రటేరియట్‌లో జనవరి 31 నుండి ఫిబ్రవరి 6 వరకు రోజూ సమావేశమై సుమారు 50 అనధికారుల నుండి లోకల్ ఫండ్ అకౌంట్సు ఎగ్జామినర్ విద్యాశాఖ డైరెక్టరు, పర్జనుజవరలు ప్రజారోగ్య డైరెక్టరు, మ్యునిసిపల్ కమిషనర్లు జిల్లాబోర్డుల ఇన్‌స్పెక్టరు, ఆర్థిక కార్యదర్శి మొదలుగాగల ఉద్యోగులనుండి సాక్ష్యము సేకరించిరి మదరాసు వాణిజ్యమండలి, హిందూస్థాన్ వాణిజ్యమండలి మదరాసు కర్తకుల సంఘముల ప్రతినిధులను కూడ విచారించిరి. మ్యునిసిపల్ కమిషనర్లు, జిల్లాబోర్డుల ఆదాయమును పెంపుచేయు మార్గములను తెలుపుకొనిరి. కొంతమంది రాష్ట్రప్రభుత్వము గ్రాంటులను ఇచ్చేపద్ధతిని మార్చుకొని ఉదారముగా ఇవ్వవలెననిరి. కొంతమంది విక్రయపు పన్నులో కొటాను కోరిరి, మరికొందరు బజారులో బుణము చేయుటకు స్వేచ్ఛ ఇవ్వవలెనని కోరిరి. బస్సులను నడిపే అధికారము స్థానికసంస్థలకు ఇవ్వవలెనని సూచించిరి.

కమిటీ 1950 మే, జూన్‌లలో ఇండియా ప్రభుత్వమునకు నివేదిక పంపునని తెలియుచున్నది.

కాంగ్రెస్ కార్యవర్గం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: అఖిల భారత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం, ఫిబ్రవరి 18, 19 వ తేదీలలో, రాజ్యాంగ సమావేశ సభ "క్లబ్‌హౌస్"లో జరుగుతుంది.

వయోజన విద్యా వారోత్సవం

ఆంధ్రజిల్లాలలో పలుచోట్ల సభలు

కడప

వయోజన విద్యావార ప్రారంభోత్సవం సందర్భాన ముద్దుకృష్ణ కాటకాల భవనంలో లక్ష్మీనారాయణ రావు గారి అధ్యక్షతను ఒక బహిరంగ సభజరిగింది. వారు ప్రసంగిస్తూ నూతన రాజ్యాంగం ప్రకారం, వయస్సు వచ్చినవారి కందరికీ ఓటు చేసే అవకాశం లభించిందనీ, పరియాయిన ప్రతినిధులను కూడ సభలకు పంపుటకు ఎంతో విచక్షణ అవసరమనీ, అట్టి విచక్షణ జ్ఞానము విద్యలేనిది రాజాలదనీ, కాబట్టి విద్యావంతులందరు నిరక్షరాస్యతను రూపుమాపుటకు పూనుకోవలెననీ ఉద్బోధించారు.

రాయదుర్గం

వయోజన విద్యావారోత్సవం సందర్భంలో అరబిక్ కాలేజీలో సుందరమయ్యరుగారి అధ్యక్షతను సభ జరిగింది. ఆర్. వి, సుబ్బారావు, నాగభూషణం, అబ్దుల్‌హక్, జహరుద్దీన్ సాహెబ్, మేజరు బాను, ఎం. వి. లక్ష్మీపతి, బి. కాల్యాణదేవిగారలు వయోజన విద్యప్రాముఖ్యతను గురించి ప్రసంగాలు చేశారు.

నర్సారావుపేట

వయోజనవిద్యావారోత్సవం సందర్భాన జి. సుందరనారాయణగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. వయోజన విద్యావసరమును గురించి పలువురు ప్రసంగించిన అనంతరం సభ ముగిసింది.

కాళహస్తి

దక్షిణ భారత వయోజన విద్యా వారోత్సవం సందర్భాన వి. ఎ.ఎస్. నారాయణమూర్తిగారి అధ్యక్షతను సభ జరిగింది. ఎం. నరసింహాచారి, డా॥ సి. కె. సుబ్బారావు, ఎన్. వి. శివయ్య మున్నగువారు దేశంలో నిరక్షరాస్యతను రూపుమాపవలసిన అవసరమును గూర్చి ప్రసంగములు చేశారు.

విజయవాడ

వయోజన విద్యావారోత్సవం సందర్భాన, క్రమశాంబామల్లేశ్వరాంధ్ర గ్రంథాలయంలో కె. నాగభూషణరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. చల్లతల్లిరంగారావు మున్నగువారు వయోజన విద్యావసరాన్నిగురించి ప్రసంగములు చేశారు.

భీమవరం

వయోజన విద్యా వార రెండవ దినమున పెద్దాడ రామస్వామిగారి అధ్యక్షతను సభ జరిగింది. వి. కామేశ్వరరావు, డి. ఆర్కు సోమయాజులు, పి. ఎల్. ఎన్. శర్మ, పి. అనమయామ్మ, వి. విశాలాక్షి, వి. వి. సూర్యప్రకాశరావు, కె. సి. హెచ్. వి. రమణగారలు వయోజన విద్యా వ్యాప్తికి అనుసరించదగు కార్యక్రమమును గురించి, దాని ప్రాముఖ్యమును గురించి ప్రసంగించారు.

హిందూపురం

మనదేశ స్వాతంత్ర్యం సుస్థిరమై శాంతి భద్రతలతో ముందడుగు వేయవలెనంటే దేశంలోని నిరక్షరాస్యత పూర్తిగా నశించాలని వయోజన విద్యా వారం సందర్భాన జరిగిన సభలో ఫిర్కా అభివృద్ధి శాఖాధికారి డి. సూర్యనారాయణరావు గారు ఉద్బోధించారు. దుర్భాక కృష్ణయ్య, ఎ. ఎస్. వర్మ, కె. ఎం. రావుగార్లు వయోజన విద్యా దానితో గ్రంథాలయాలకుగల సంబంధమును గురించి ప్రసంగాలు చేశారు.

పటమటలంక

వయోజన విద్యా వారోత్సవం సందర్భాన పర్వోత్తమ భవనమునందు డి. రామయ్యనాయుడుగారి అధ్యక్షతను సభ జరిగింది. పి. కె. రంగనాయకులు, పాతూరి నాగభూషణం, మున్నగువారు వయోజన విద్యావశ్యకతను గురించి ప్రసంగములు చేశారు.

పటపట

దక్షిణభారత వయోజన విద్యా వారోత్సవం సందర్భంలో యిక్కడ కొరపాటి వెంకటసుబ్బారావుగారిచే బాపట్లలో వయోజన విద్యా కేంద్రం ప్రారంభింపబడింది. అప్పుడు స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతను సభ జరిగింది. నర్రావుల వెంకటసుబ్బారావు, ఎ. వి. రెడ్డి, రాగి పుష్పలీలమ్మ, మున్నగువారు వయోజన విద్యా ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు.

పెనుగొలను

శ్రీ జోధ్దారక నాగేశ్వరరాయ గ్రంథాలయం తరపున వయోజన విద్యా వారం జరుపబడుతున్నది. ఈ సందర్భాన నోలేటి సీతారామానందరావుగారిచే యిక్కడ వయోజన విద్యాపాఠశాలకు ప్రారంభోత్సవం జరుపబడింది.

బందరు పురపాలక సంఘ సమావేశం

1950-51 బడ్జెటు అంచనాలపై చర్చ

బందరు, ఫిబ్రవరి 4: ఈ పురపాలక సంఘ సమావేశం గత మంగళవారంనాడు ఉపాధ్యక్షులు శోభనాద్రి నరసింహారావుగారి అధ్యక్షతను జరిగినప్పుడు 1949-50 కొత్తబడ్జెటు, 1950-51 బడ్జెటు అంచనాలు పరిశీలనకు వచ్చినవి. సభా ప్రారంభంలో విన్నకోట ఉదయ భీమరాజుగారు ప్రజారోగ్యశాఖకింద, నీయమాల ప్రకారం కన్న హెచ్చు వ్యయమును చూపించారనీ, ప్రభుత్వమువారి గ్రాంటు లేకుండానే, మునిసిపల్ సిబ్బందికి ఇంటి అద్దెభత్యంకింద ఖర్చుచూపించారనీ 1949-50 పాటపాడిన కూరగాయల మార్కెటు ప్రాంతంకన్న హెచ్చు విస్తీర్ణంగల స్థలములోకి అమార్కెటు మార్చబడినందున, దీనికి 1950-51 లో వచ్చే హెచ్చురాబడి మొత్తమును చూపలేదనీ ఆక్షేపణ తెలియచేశారు. డా॥ శీలం పెట్టి హనుమంతరావుగారు ఈవిషయములు పరిశీలనకు కావలసిన కాలము లేకుండుటచే సభ్యులు వీటిని జాగ్రత్తగా చూచుటకు అవకాశము లేకపోయినదనిన్నీ, యీ అంశములను మరొకవారం వాయిదా వెయ్యాలనీ, ప్రతిపాదించారు. కాని అది వీగిపోయింది. తర్వాత బడ్జెటు అంశాలపై చర్చప్రారంభమయ్యెను. తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు కొత్త బడ్జెటు, బడ్జెటు అంచనాలలో కొన్ని సవరణలు సూచించారు. ఇంతలో సభ్యులలో ఒకరు చర్చ ముగించవలసిందిగా ప్రతిపాదనచేశారు. వెంకటేశ్వరరావుగారు తమ సవరణలను అధ్యక్షునకు అందచెయ్యగా వాటిని తీసుకొనుటకు ఆయన నిరాకరించటం, అందుపై కొంత వాగ్వాదం జరిగి, చివరకు అధ్యక్షుడు వెంకటేశ్వరరావుగారి సవరణలను మినిట్సు పుస్తకములో 'పేస్టు చేసి' వాటిపై చర్చ నిరాకరించటం జరిగింది. స్వ. వి.

భార్యను హత్యచేసినందుకు ఉరిశిక్ష

కడప, ఫిబ్రవరి 7: చింతలకోన గ్రామస్థుడు పి. పెద్దగంగులు అను వతనికి, గత సెప్టెంబరు నెల 15 వ తేదీను తనభార్య గంగమ్మను ఈటెతో పొడిచి చంపిన నేరమునకై, జిల్లా సెషన్సుజడ్జి ఉరిశిక్ష విధించిరి. స్వ. వి.

లారీ క్రిందపడి బాలుని మరణం

మంగళగిరి, ఫిబ్రవరి 6: తాడేపల్లి సమీపమునందు ఒకబాలుడు లారీక్రిందపడి వెంటనే మరణించెను. లారీ డ్రయివరును తాడేపల్లి పోలీసువారు అరెస్టుచేసిరి.

సభలు సమావేశములు

గుంటూరుజిల్లా ఎఱుకల మహాసభ రామేశ్వరం నాయయ్యగారి అధ్యక్షతన యీనెల 11 వ తేదీన బాపట్లలో జరుగుతుంది.

పల్లపు హనుమయ్యగారు సభను ప్రారంభించెదరు.

ఆంధ్రరాష్ట్ర ప్రాచ్యవిద్యార్థి పరిషత్కార్యకర్త సమావేశము 12-వ తేదీ సంస్కృత కళాశాలలో జరుగును.

నరసన్నపేట

వయోజన విద్యావారోత్సవం సందర్భమున నేరెల సుందరనారాయణగారి అధ్యక్షతను సభ జరిగింది. శశిభూషణశుప్త, కర్రి సుబ్బరాయశాస్త్రి, బైరాగి, వై. కృష్ణమూర్తి మున్నగువారు వయోజన విద్యా ప్రయోజనాలనుగురించి ప్రసంగించారు. అనంతరం వయోజన విద్యా ప్రచారక సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది.

రాష్ట్రంలో ప్రజారోగ్యస్థితి

ఏలూరులో కలరావల్ల 15 మరణాలు

ఏలూరు, ఫిబ్రవరి 7: ఇచ్చట ఇప్పటికి వారంరోజులలో కలరావ్యాధి 40 మందికి సోకినది. 15 గురు మరణించిరి. మునిసిపలు ఆరోగ్య శాఖాధికారి సి. ఎస్. గోపాలస్వామయ్యగారు పురమందు విరివిగా ఇంజక్షన్లు లేమ నలు చేయించుట, యీతర నిరోధక చర్యలను తీసికొనుట జరిపించుచున్నారు. ఇప్పటికి దాదాపు 12 వేల మందికి ఇంజక్షన్లు వేయుట జరిగినది. (స్వ. వి.)

మంగళగిరిలో మశూచికం

మంగళగిరి, ఫిబ్రవరి 6: ఇచ్చట మశూచికం జాస్తిగా వున్నది. 10 మందికి పోకి యిద్దరు చనిపోయినట్లు తెలిసినది. హెల్తు డిపార్టుమెంటువారు తగినచర్యలు తీసుకొనుచున్నారు. (స్వ. వి.)

విజయవాడ, ఫిబ్రవరి 7: నిన్న స్థానిక గాంధీజీ మునిసిపల్ హైస్కూలు తెలుగు పండితుడు పింజల శంకరయ్యగారు కలరావల్ల మరణించిరి. నేడు మునిసిపల్ పాఠశాలలన్నియు వారి స్మారకార్థమై మూసివేసిరి. (స్వ. వి.)

రేణిగుంటలో కలరా: నలుగురి మరణం

తిరుపతి, ఫిబ్రవరి 7: రెండు దినములుగా రేణిగుంటలో కలరావ్యాధి వ్యాపించియున్నది. ఇప్పటికి 18 మందికి వ్యాధి తగిలి 4 గురు మరణించిరి. పంచాయతీ బోర్డు స్పెషల్ ఆఫీసర్ కె. దక్షిణామూర్తి ఆరోగ్యశాఖ ఇన్స్పెక్టర్‌గార్లు వ్యాధిని అరికట్టుటకు తగుచర్యలు తీసుకొంటున్నారు. (స్వ. వి.)

సిటీ సివిల్‌కోర్టు జడ్జీలు

చెన్నపట్నం, ఫిబ్రవరి 8: శ్రీ వై. భరతశాస్త్రి సబ్ జడ్జి రాజమండ్రి మదరాసు సిటీ సివిల్‌కోర్టు ప్రిన్సిపల్ జడ్జీగను, శ్రీ కె. చక్రవర్తిగారు సబ్ జడ్జి, మయూరం సిటీ సివిల్‌కోర్టు అడిషనల్ జడ్జిగను నియమింపబడగలరని తెలియుచున్నది.

ఇన్‌కంటాక్సు ప్రాక్టిషనరుల కార్యాలయములను దుకాణాల సిబ్బంది చట్టమునుండి ప్రభుత్వంవారు మినహాయించిరి.

గోవా నరచుల కొరత

ఇండియాతో ప్రస్తుతం గోవా సంబంధాలు కొరవగా నున్నందున, పొటింగు చేయుటకు గోవాలను గోవా గుడ్డలను వాడరాదని కేంద్ర ప్రభుత్వంవారు ప్రజలను హెచ్చరించిరి. సిమెంటు మార్కెటింగు సొసైటీవారు సిమెంటు సంచులలో గాక కొలతగా విక్రయించవచ్చునని, ప్రత్యేక రకం రైలుపెట్టెలలోను రవాణా చేయవచ్చునని ఉత్తరువు చేసిరి.

విక్టోరియా హాస్టలు (మదరాసు) సువర్ణోత్సవం 7, 8 తేదీలందు జరిగెను. గవర్నరు గారు ప్రారంభోపన్యాసము నొసంగిరి. ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు కీ॥ శే॥ ప్రొఫెసరు రంగనాథ మొదల్యారు పటమును ఆవిష్కరించిరి.

ఫ్రాన్స్‌లో కొత్తప్రభుత్వం

పారిసు, ఫిబ్రవరి 7: సోషలిస్టులు ఎవ్వరూ లేకుండానే ఫ్రాన్సులో ఈవేళ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డది. ప్రభుత్వంలో సోషలిస్టులులేకుండా పోవటానికి యుద్ధానంతరం ఇదే మొదటిసారి. మాజీ ప్రధాని బీడాల్ట్ ఈ ప్రభుత్వాన్ని ఏర్పరిచాడు.

కిందటి మంత్రివర్గంలో ఉన్న సోషలిస్టు సభ్యులు, తక్కువ జీతాలవాళ్లకు ఇచ్చే ఎలవెన్సుల విషయమై ప్రధానితో తగాదావచ్చి రాజీనామా ఇచ్చారు.

కేంద్రప్రభుత్వ కార్యాలయ సంస్కరణ

భారత ప్రభుత్వ పరిశీలన పటేల్ సమాధానం

ఢిల్లీ, ఫిబ్రవరి 8: నేడు ఇండియా పార్లమెంటులో ఖాళా రాజకంజారుగారడిగిన ప్రశ్నకు సమాధానముగా భారత ప్రభుత్వ ఉపప్రధాని సర్దారు పటేలుగారిట్లు చెప్పిరి. కేంద్ర ప్రభుత్వపు సెక్రటేరియటు కార్యాలయమును సిబ్బంది విషయములో సంస్కరించు విషయమై యున్న గోపాలస్వామి అయ్యంగారు సమర్పించిన నివేదిక ఇండియా ప్రభుత్వమువే పరిశీలింపబడుచున్నది. వీలైనంత త్వరలో ఇండియా ప్రభుత్వం యీ విషయంలో ఒక నిర్ణయము చేయగలదు. ప్రభుత్వమొక నిర్ణయము చేయుటకును గోపాలస్వామి అయ్యంగారి నివేదికను పార్లమెంటు సభ్యులకు సమర్పింపజాలము.

తిరుమలరావుగారు : ఆ నివేదికలోని సారాంశము ఇదివరకు వార్తాపత్రికలలో ప్రకటింపబడినది. దానిని మీరు గమనించితిరా ?

సర్దారు పటేలు : వార్తాపత్రికలలో ప్రకటింపబడినది. ఎల్లప్పుడు నిర్దుష్టమైన వని చెప్పలేములేదు.

గోవాపై నెహ్రూ ప్రకటన

పోర్చుగీస్ పత్రికలలో ప్రచురణ నిషేధం

లండన్, ఫిబ్రవరి 7: పోర్చుగీసు అధికారులు పరిశీలించి నిషేధించుటవల్ల గోవా విషయమై నిన్న భారతప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు భారత పార్లమెంటులో గావించిన ప్రస్తావన పోర్చుగీసు పత్రికలలోని కెక్కలేదని యిచ్చటికి వార్తలు వచ్చినది.

గోవా భారతదేశములో లీనమైపోయిన యెడల క్రైస్తవమతమునకు ఉపద్రవము కలుగునని తూ. ఆఫ్రికాయందలి కాన్సుల్ జనరలు గావించిన ప్రకటన మీ దృష్టి నాకర్షించినదా ? అని పార్లమెంటులో పృచ్ఛచేయగా 'గోవా భారతదేశమునకు రావలసియుండునను విషయమై నా మనములో నెట్టి సంశయములును లేవు' అని పండిత నెహ్రూ సమాధాన మొసంగెను,

గోవా యందలి పోర్చుగీస్ సేన ద్విగుణీకృతము గావింపబడెనా ? యని యడుగగా సేన యెంతగా పెంచబడెనో భారత ప్రభుత్వమువారికి తెలియలేదని పండిత నెహ్రూగారు చెప్పుచు ఆసేనను యిబ్బడి చేసినను శాల్గరెట్లు చేసినను భారతప్రభుత్వమువారి కొక్కటే ననిరి.

'గోవా భారతదేశమునకు రావలసియుండును' అని పండిత నెహ్రూగారు పార్లమెంటులో గావించిన ప్రకటనపై వ్యాఖ్యానింప పోర్చుగీసు అధికారులు నిరాకరించిరి.

సారస్వతంలో నోబెల్ బహుమతి చర్చిల్ కిస్తారా

స్టాక్‌హోల్మ్, ఫిబ్రవరి 8: ప్రపంచమంతటిలోను గొప్ప, సాహిత్యక్షేత్రపు యీ సంవత్సరం యివ్వవలసిన నోబెల్ బహుమానమునకు అర్హులైనవారిని నిర్ణయించుటకు బ్రిటిషు రచయితల పేర్లు 7 మంది సూచింపబడెను. వారిలో మాజీ బ్రిటిషు ప్రధాని యగు చర్చిలు పేరుకూడా సూచింపబడెను. గత నవంబరు మాసంలో చర్చిలుకూడా బహుమాన పాత్రుడుగా పేర్కొనబడినప్పుడు స్వీడెనులోని పరిషత్తు ఆ విషయమై ఏమీనిర్ణయము చేయలేకపోయింది. బహుశః యీ సంవత్సరము సాహిత్యక్షేత్రపు కొరకై రెండు బహుమానము లివ్వబడవచ్చును. ఒక్కొక్క బహుమానము 10 వేల పౌనులుండును.

నోటీసు

ఎస్. ఎస్. "జలగోపాల్"
మద్రాసు - రంగూన్

కలకత్తా - చిట్టగాంగ్ - అక్యాబ్ - రంగూన్ - మద్రాసు - మధ్య ఆటుయిటు రెగ్యులర్ సర్వీసు.

పై ప్యాసెంజరు స్టీమరు 1950 సం॥ ఫిబ్రవరి 18-వ తేదీ ప్రాంతములో ప్రయాణీకులతోను, వరుకులతోను మద్రాసు నుండి రంగూనకు బయలుదేరును. అందులో 1, 2, డెక్ తరగతుల వసతులు పుష్కలముగా కలవు అవసరమైన వర్తమానములు కలిగి యున్న ప్రయాణీకులు బుకింగుకు కాని, వివరములకు గాని దిగువవారితో సంప్రదించవచ్చును

కే. పి. వి. పేక్ మహమ్మద్ బ్రదర్ అండ్ కంపెనీ,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు.
టెలిగ్రాఫ్ అడ్రసు "Jalanath"
మద్రాసు.
టెలిఫోన్ నం. 4972.

ఉబ్బసం మందు

చిత్రకోట ఉబ్బసం మందు (రిజిస్టర్డు)
దీనిని 4-3-50 తేది పౌర్ణమినాడు సేవిస్తే ఒక్కమోతాదుతో ఉబ్బసం పూర్తిగా వదలుతుంది. కాబట్టి యాంగ్లీషులో ప్రాయవలెను.
Shri Mahatma Yogi Baba Ayurvedic Buti Bhandar, Chitrakot U P

ఉత్తమ జాతుల కోళ్లు

ఆస్ట్రేలియా నుండి వచ్చినవి.
నల్ల ఆస్ట్రాలార్ప్స్
ఎర్ర రోడైలెండ్సు
తెల్ల లెగారన్లు
పొదుగుటకు పిల్ల గ్రుడ్లు లభించును
ఆస్ట్రా ఫార్మర్సు అసోసియేషన్
నందిగామ, కృష్ణా జిల్లా.
టెలిగ్రాములు : "Farmers"

కార్నివాల్ & మిలిటరి టాటూ

ఎలండ్ గ్రౌండ్సులోపల
12-2-50 వరకు
పా. 4 గం. లమండి రా 10 గం. లవరకు
కార్నివాల్ గ్రౌండ్సుకు ప్రవేశరుసుము 4 అణాలు
రేపు ప్రత్యేక ఆకర్షణ పా. 6 గం. లకు
ఎన్. ఎస్. కృష్ణన్, టి. ఏ. మధురం
గార్డబే కేవలము క్రొత్తరకపు విన్యాసము.
టిక్కెట్లు రు 10/- రు 5/- రు 1/- 8 అణాలు
ఒకసూపెనీర్ ప్రోగ్రాంకొనివహుమతినిగెలవండి
బస్సు. ట్రాం యేర్పాట్లు రాత్రి 11 గం. లవరకు కలవు. ఫోన్ : 84198

ఆయిల్ యింజన్లు

సీమలో రీకండిషన్ చేయబడినవి.
డైరెక్టు ఇంపోర్టు



వివరములకు :
ఇండో లంక ట్రేడర్సు,
38, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
పో. బా. 1711. ఫోన్ : 4452.
Grams: "Indolanka"

కూడబెట్టి వుంటే బాగుండేదనుకునే సమయం వస్తుంది



పట్టుబడిపోయింది

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లలో
పిటిని తపాలాఫీసులలోను, అధికార నియుక్తులైన ఏజెంట్లవద్దను (నియమింపబడిన హోటల్లలో), సేవింగ్స్ బ్యూరోలలోను పొందవచ్చును.
న్యూ ఢిల్లీ, ఇండియా ప్రభుత్వ ఆర్థిక మంత్రి కార్యాలయ ప్రకటన.
AC 75 TG

ఇంత గొప్పది

స్వల్ప ధరకు

పాలా వెలంపట్యంతము దినదినము క్షీరముఖ మును ఇవ్వగల యీ సబ్బులో మరియొకటి పాటికిరాదు మిక్కిలి పరిశుభ్రమైన వల్లని వెజిటబుల్ మానెలతో తయారైన యీ సబ్బు సుగంధవాసితమై హాయిగానుండి ఎక్కువసేపు శిఖము తెల్లని నురగును ఇచ్చును

ఖీరు క్షీరమువకుగూడా గ్రాడెక్ సబ్బును ఉపయోగించి అచ్చుకు వమ్మండి వెజిటబుల్ మానెలతో సబ్బులను తయారుచేయుటలు గ్రాడెక్ వారి ప్రత్యేకతలు

త్వరితమైన మెత్తని క్షౌరముంక



పాండూదేశమంతటను మరియు ఇతర దేశము లలోనుగల ఖ్యాతిగాంచిన ఆ బ్రాండులగు క్షౌర సామాగ్రియు "రాండు" నువాడి మిక్కిలి యుస్తుతులందు వాని కొనదార్ల ఆదరణను పొందుచున్నవి.

తయారు 3 రూపాయలు

గ్రాడెక్‌వారి ఇతర వస్తువులగు టాయిలెట్ సబ్బులు • గ్లిసరిన్ తలమానె • ఓడ కొలోన్

రకము

గ్యారంటీగా 100% పెర్ఫెక్టుగానివి ఫిట్టిలో అంతు లేదు

గ్రాడెక్ సోప్స్ లిమిటెడ్

సేల్సు డిపార్టుమెంట్లు

కౌంటాయి జాకబ్‌సర్కిలు పోస్టు

మద్రాసు-184 ఫ్రాడ్వే

మీ భోజన పదార్థములద్వారా చక్కని పుష్టిని సంపాదించాలంటే దీనిని, సేవించండి-

గ్లూకోవిటా

గ్లూకోజ్-డి

శక్తిని వృద్ధిపరచు ఆహారము

కారన్ ప్రోడక్ట్సు కంపెనీ (ఇండియా) లిమిటెడ్

పోస్టు బాక్సు నెం 994 బొంబాయి

డిస్ట్రిబ్యూటర్లు

పేరీ అండ్ కంపెనీ లిమిటెడ్

పోస్టు బాక్సు నెం 12 మద్రాస్

CP 5 TEL

గనోక్వెల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

"ద్వారం నాయుడుగారిని పాశ్చాత్య దేశాలకు పంపాలి"

కౌన్సిల్ అధ్యక్షుడు రామకృష్ణరాజు అభిలాష

విజయనగరం, ఫిబ్రవరి 2 నాయుడు గారి ప్రతిభ దక్షిణదేశంలోనే కాక ఉత్తర దేశంలోకూడా ప్రతిధ్వనించి, దేశీయ నాయకులయిన పండిత నెహ్రూ, బాబూ రాజేంద్రప్రసాద్, మొదలగు ప్రముఖుల జోహారు లందుకుంది ఇక మన నాయుడుగారిని పాశ్చాత్యదేశాలకు పంపి ఆంధ్రుల ప్రతిభ పాశ్చాత్యులకు చవి చూపాలి. అందుకు మనమంతా వెంటనే కృషి చేయటం అవసరం." అని మద్రాసు కౌన్సిలు అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణ రాజుగారు ఇచ్చట మహారాజా సంగీత కళాశాలలో తమకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ అన్నారు. రాజుగారు తమ ప్రసంగంలో నాయుడు గారికి గవర్నరు అధ్యక్షతను జరిగిన మహా సన్మానానికి తమ కృషే కారణం అని అనుట సరికాదనీ, నాయుడుగారిలో వుండే అసమాన ప్రతిభే ఆయనికి సన్మానం జేసిందనీ అన్నారు. రాజ్యార్థిక సభికులకు పరిచయంచేస్తూ వెంకటస్వామి నాయుడుగారు రామకృష్ణ రాజుగారు కళోపాసకులే కాక కళాపోషకులు కూడా నన్నారు. ద్వారం బాబూ రావుగారు సన్మానపత్రం చదివారు. తరువాత శ్రీ రంగం నారాయణబాబుగారు రాజుగారు కళోపాసకులను పోషించడానికి అనేకవిధాల కృషి చేస్తున్నారని, వారి కృషికి ప్రజలూ, పరమాత్ముడూ తోడ్పడుగాక అనీ అన్నారు.

తరువాత రాజుగారు ప్రముఖ చిత్రకారుడు ఆ. పైడిరాజుగారు నడుపుతున్న "ఆంధ్రా ఆర్ట్ ఎకాడమీ"కి వెళ్లి వారి చిత్రాలను పరిశీలించారు. పైడిరాజుగారు అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనాల్లో బహుమతులు పొందిన తమ చిత్రాలు గురించి వివరంగా రామకృష్ణ రాజుగారికి బోధపర్చారు.

ప్రభుత్వాన్ని దుయ్యపట్టడమే పనిగా పెట్టుకోరాదు'

నమూనా శాసనసభలో రాజుగారి ప్రసంగం

"తమ నియోజకవర్గంనుంచి ఎన్నిక అయిన కాంగ్రెసుపక్షీయుడు, ప్రతిఒక్క ప్రభుత్వచర్యనూ దుయ్యపడుతూ వుండాలనీ, నిర్విరామంగా ప్రశ్నపరంపరలను శాసనసభలో వేస్తూవుండాలనీ, అలాగాని వాడు తమనియోజకవర్గసభ్యుడు చావలేని వాడనీ ప్రజలు అభిప్రాయపడుట చాలా శోచనీయమని" లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణరాజు గారు ఇచ్చట పమూనాపార్లమెంటుకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. ఈ విషయంలో, ప్రజాస్వామ్యం తాలూకు మూలసూత్రాలనుకూడా ప్రజలు అర్థంచేసుకోలేదేమోనని అనుకోవలసి వస్తున్నది. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం శాసనసభలోని వ్యతిరేక పక్షంవారిపని. ప్రభుత్వపక్షంవారు మాత్రం పార్టీపరమేశాల్లో మాత్రమే చర్చించుకొని నిర్ణయానికివస్తారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిళ్ళయిన ఇంగ్లాండు, అమెరికా, స్విట్జర్లాండు మొదలగుదేశాల్లో అవలంబించే విధానమే ఇది అని రాజాగారన్నారు.

రాజుగారిని సభికులకు పరిచయంచేస్తూ పసుమర్తి వీరభద్రస్వామిగారు నమూనా శాసనసభ ప్రారంభోత్సవాన్ని జరుపుటకు నిజ శాసనసభాధ్యక్షుడు అంగీకరించుట తమభాగ్యం అన్నారు. పరోజనపీటింగు రాబోతున్న ఈ రోజుల్లో పౌరులను తరిపీదుచేయడానికి ఈ విధమయిన నమూనా పార్లమెంటులు ఎంతయినా సహాయపడతాయన్నారు. ఈ శాసనసభను వీరభద్రస్వామిగారే స్థాపించారు.

రామకృష్ణరాజుగారు యిక్కడ మహారాజావారి కళాశాలను కూడ వెళ్లిచూసారు. రాండు మహాలులో ప్రిన్సిపాల్ డా॥ ఎ. ఎల్. నారాయణగారి అధ్యక్షతను సభ జరిగినది. అధ్యక్షుడు రాజుగారిని సభ్యులకు పరిచయముచేసారు. రాజుగారు ప్రసంగిస్తూ భారతభారత ఔన్నత్యము విద్యార్థుల భుజస్కంధములపైనున్నదని ప్రపంచమున శాంతిస్థాపన జరుగవలెనన్న మహాత్ముని శాంతిసూత్రముల నవలంబించుటయే ఏకైక మార్గమనీ, ప్రపంచమున శాంతిస్థాపనచేయుటకై యత్నించుటకు ముందు, ప్రతిదేశమునను శాంతియుండవలెననియు, అందులకు ముందు ప్రతివ్యక్తియు తన్నుతాను శిక్షణయందుంచుకొని తన సోదరుని సంస్కరింప ప్రయత్నింపవలెననీ అన్నారు. తర్వాత విజయనగర రాజవంశము కళలకు, విద్యలకు చేసిన సేవను గూర్చి పలుకుచు "రాండు మహాలు" వంటి భవనమును కళాశాలోపయోగమునకై ఇచ్చిన రాజాసాహెబువారిని కొనియాడారు. విద్యార్థి సంఘాధ్యక్షుని వందనములతో సభ ముగిసింది రాజుగారి రాకను పురస్కరించుకుని సాయంకాలము కళాశాలకు సెలవిచ్చారు.

కిళాంబి రంగాచార్యులుగారి పదవీ విరమణ

మహారాజావారి కళాశాల గణితశాస్త్ర ప్రధానోపన్యాసకుడు కిళాంబి రంగాచార్యులుగారు ఉద్యోగమునుండి విరమించు సందర్భమున కళాశాలాధ్యాపకులు ప్రిన్సిపాలు డా॥ ఎ. ఎల్. నారాయణగారి అధ్యక్షతను వీడ్కోలు విందు పభజరిపారు. పభలో ప్రిన్సిపాల్‌గారు కిళాంబి వారి కుటుంబము ఈ కళాశాలకు చేసిన సేవను ప్రశంసించారు రంగాచార్యులుగారి ధీవిశేషమును, హృదయవైశాల్యము గురించి ప్రశంసించిన మీదట ఉపాధ్యాయులు రంగాచార్యులుగారికి ఒక వెండిపళ్లెరమును జ్ఞాపకార్థము ఒసంగారు. రంగాచార్యులు గారు సమాధానమిచ్చుచూ, తమ యందు చూపిన ప్రేమకు గౌరవమునకు కృతజ్ఞత తెలిపి తన జీవితమంతయు దేశసేవకు, ఈ కళాశాల పేరుకు గడుపుదుమన్నారు. ప్రిన్సిపాలుగారు పభనుముగిస్తూ రంగాచార్యులంగారివంటి ప్రతిభావంతులు దేశసేవ చేయుటకు తగిన పదవకాశములను భగవంతుడు కలిగించుగాక అన్నారు.

రీగే కమిటీ సిఫార్సుల ప్రకటన

ఈ నెల మూడో వారంలో జరుగుతుంది.

హైద్రాబాదు ఫిబ్రవరి 7: హైదరాబాదులోని ఫ్యాక్టరీ కార్మికుల విషయమై దర్యాప్తు చేయటానికి లోగడ నియమితమైన రీగే కమిటీ వారి సిఫార్సులను ఈ నెల మూడవ వారంలో ప్రభుత్వం ప్రకటించ గలదని అధికార వర్గాల ద్వారా విశ్వసనీయంగా తెలిసినది.

రీగే సిఫార్సులలో చాలా వాటిని ప్రభుత్వం అంగీకరించిన దని కూడా తెలిసినది. ఈ సిఫార్సులను పరిశీలించే సమయంలో కార్మికుల విషయమై తాము సాధ్యమైనంత సానుభూతినే అవలంబించామని అధికార ప్రతినిధి ఒకరన్నారు.

బొరంగాబాదు మిల్లు యజమానులకు, కార్మికులకు వచ్చిన తగాదా పరిష్కారం కోసం ఏర్పాటు చేయబడిన పారిశ్రామిక న్యాయస్థానం, కార్మికుల సమ్మె, ఆ తరవాత మిల్లుమూసివేత రెండూ చట్టవిరుద్ధమేనని, కనుక మూసివేత కాలానికి కూడా (నవం. 1 నుండి 21వరకూ) కార్మికులకుజీతాలివ్వాలని లోగడతీర్పునిచ్చింది. ఈజీర్పు చెల్లదని, తమకు సంబంధించని జీతాలవిషయమై తీర్పు చేయటానికి న్యాయస్థానానికి అధికారం లేదని, యజమానులు దేశం ఒక దరఖాస్తును జస్టిస్ శ్రీపతిరావు మహమద్ అహమద్ అయ్యారి గార్లకు సమర్పించారు. ప్రభుత్వం తరపున రావు బహదూర్ రాజారాం అయ్యార్, మిల్లు యజమానుల పక్షాన ఎస్. వరదరాజ అయ్యంగారు వాదిస్తున్నారు.

తిరుత్తని తాలూకాలో రైతుల దుస్థితి: రెవిన్యూమంత్రికి ప్రజల విజ్ఞప్తులు: సీతారామ రెడ్డిగారి వాగ్దానం

తిరుత్తని, ఫిబ్రవరి 4: మద్రాసు రెవిన్యూమంత్రి హోమ్ సీతారామ రెడ్డిగారు చిత్తూరుజిల్లాలో పర్యటనమనిమిత్తము నేడుదయము మనరాసునుంచి వచ్చిరి. ఈ తాలూకాలోని తూర్పుభాగమున కనకమ్మసత్రం సమీపమున జిల్లా పరిషద్దులలో చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులు యస్. పి. చెంగల్రాయనాయుడు, జిల్లాకలెక్టరు సి. రామచంద్రన్, చంద్రగిరి డివిజన్ అసిస్టెంటు కలెక్టరు టి. యస్. శివసుబ్రహ్మణ్యం, తిరుత్తని తాలూకా రెవిన్యూ-పోలీసు ఉద్యోగులు మొదలైనవారు మంత్రిగారికి పుష్పమాలలు వేసి స్వాగతము చెప్పిరి.

చిత్తూరుజిల్లా పరిషద్దు ప్రదేశమునుండి కనకమ్మసత్రం గ్రామమునకు మంత్రిగారి బృందము విచ్చేయగా ఆ గ్రామప్రజలు మంత్రిగారిని గౌరవ పురస్సరముగా సన్మానించి తిరుపతి దేవస్థానం ఎస్టేటులోని తమ గ్రామము-పరిసర గ్రామములు మున్నగు వానియందలి రైతుల కష్టనిష్టురములను గుర్తియు, చెరువులు, ఊటకాలువలు మున్నగునాని మరమ్మత్తులను గూర్చియు విన్నవించుకొనిరి. మంత్రి రెడ్డిగారు ఆ వెంటనే కనకమ్మసత్రమునుండి బయలుదేరి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమగు తిరువాలంగాడు గ్రామమునకు వెళ్లిరి. ఆ యూరియందుగూడ పరిసర గ్రామాదుల రైతులాది గాగల వారందరు మంత్రిగారికి స్వాగత మొసగి ఆ ప్రాంతీయ రైతుల కష్టనిష్టురములను విన్నవించుకొనిరి. ప్రజాసంస్థల సందర్శనములు సంభాషణములైన తరువాత, మంత్రిగారు అధికార అనధికార బృందముతో తిరువాలంగాడులోని సుప్రసిద్ధ దైవమగు నటరాజస్వామివారి కోవెలకుపల్లి స్వామి వారిని సందర్శించిరి.

తిరుత్తనికి ఆగమనం

పిమ్మట మంత్రి సీతారామరెడ్డిగారు పరివారంగా నేడుదయము 11 గంటలకు తిరుత్తని వచ్చారు. పురప్రజలు పరిసర గ్రామాదుల రైతులపక్షాన జి. రామలింగారెడ్డి, జిల్లాబోర్డు సభ్యుడు పి. శామశాదరెడ్డి, పి. వి. సుందరవరదరాజు, బి. సుబ్రహ్మణ్యంరెడ్డి, రావూరు. పంకట్రామనాయుడు, వి. కాలయ్యెట్టి, మొదలగు వారు మంత్రిగారికి పుష్పరుమాలలు, పూలమాలలు వేసి స్వాగతమొసగిరి. మంత్రి రెడ్డిగారు వివిధవర్గములు, సంస్థలు యిచ్చిన మహజరులను అర్జీలను అందుకొని అన్నిటకు ఉచితరీతిని ప్రత్యుత్తరమొసగిరి. అందులో జి. రామలింగారెడ్డిగారు తమ గ్రామమగు పొమంతవాడ రైతుల పక్షమున సమర్పించిన మహజరులో పొమంతవాడ గ్రామము నానుకొని ప్రవహించెడి కళత్తి నదీ ప్రవాహముతో ఆ గ్రామమూగాణి భూములకు ముఖ్యమైనవని కలదియగు ఊటకాలువ గత 25 సంవత్సరములనాడు కొట్టుకొని పోయినందున గత వత్సరము ఆ గ్రామరైతులే చందాల రూపమున రెండు వేల రూపాయలు వేసరించి ప్రభుత్వపు వ్యవసాయ శాఖవారికి 1500 రూపాయలు అద్దెచెల్లించి "బుల్‌డోజరు"తో పూడిక పెత్తించి కాలువను చక్కపెట్టుకొన్నామనియు, ఆ కాలువ క్రింద 400 ఎకరాల మాగాణిలో పంటపైరు సున్నదనియు, నేడు ఆ యూటకాలువ రక్షణభారమును ప్రభుత్వము వహింపవలెననియు, అర్థించిరి. కర్లంబాకం గ్రామ రైతులపక్షమున నొక విజ్ఞాపనమును సి. వి. సుందరవరదులు, రావూరు గరప్పనాయుడు గార్లు మంత్రిగారికి సమర్పించి, విషయ విమర్శనము గావించిరి. ఇంకను అనేకమంది రైతులు మున్నగువారు, తిరుత్తని తాలూకాలో ఈ సంవత్సరము కూడా వర్షాభావమువలన పైర్లు అన్నియు ఎండిపోయినవనియు, తిరుపతిదేవస్థానము ఎస్టేటు వారిచే భూమిశిస్తుల రెమిషన్లు ఇప్పింపచేయవలెననియు, జమీందారీ రద్దుచట్టమును సత్వరము అచరణమునకు తేవలసిన అవసరమును గూర్చి విన్నవించారు. రొక్కము, ధాన్యము శిస్తుగల జమీందారీ గ్రామాదులలో నేటి శిస్తుతగ్గింపు చట్ట నిబంధనల ననుసరించి కూడా ఎకరానికి 80 రూపాయలవరకు భూమిశిస్తు ఏర్పడి, రైతులు క్రుంగిపోవుచున్నారనియు, ఈ దురంతబాధలను శీఘ్రముగా తొలగింపజేయవలెననియు, తిరుత్తని తాలూకా మొత్తమునకు అన్నిగ్రామాదుల రైతులకు వ్యవసాయోపయోగమునకు విరివిగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయింపవలెననియు, పంటలు లేక పాడుపడిన ప్రజల జీవనోపాధికి పీలగునటుల అధికపంటల నిస్తరణమునకు దోహదమగునటుల నీటిపారుదలకు చెరువులు ఊటకాలువలు అనుకట్టలు పునరుద్ధరింపజేయవలెననియు కోరిరి. మంత్రిగారు రన్నివిషయములను సావధానముగ విని వీలైనంతసాయము చేయుదుమనిరి. ఈ కార్యక్రమానంతరం మంత్రిగారు పుత్తూరు మీదుగా కాళహస్తికి వెళ్లిరి.

పుత్తూరుకు ఆగమనం

నగరి, ఫిబ్రవరి 4: మద్రాసు రెవిన్యూమంత్రి హోమ్. సీతారామ రెడ్డిగారు నేటి మధ్యాహ్నం 1 గంటకు పుత్తూరువచ్చారు. తాలూకాలోని రైతులు మంత్రిగారికి స్వాగతమిచ్చి వినతిపత్రములు సమర్పించి తమకు యీ ఏడు వర్షాలు లేక కలిగిన యిబ్బందులను వివరించిరి. మంత్రిగారు తగురీతి సహాయము చేసెదనని నుడివిరి. అనంతరం సీతారామరెడ్డిగారు ఇచ్చట నుండి కాయలూ బయలుదేరి కాళహస్తికి వెళ్లిరి. మంత్రిగారివెంట జిల్లాబోర్డు అధ్యక్షులు యస్. పి. చెంగల్రాయ నాయుడు, జిల్లా అధికారులు, జాదమునిరెడ్డిగార్లు ఉన్నారు (స్వ. వి)

కాళహస్తి రైతుల విన్నపాలకు సమాధానం

తిరుపతి, ఫిబ్రవరి 5: మద్రాసు రెవిన్యూమంత్రి హెచ్. సీతారామరెడ్డి గారు కాళహస్తిలో తమకు చేయబడిన విన్నపాలకు సమాధానమిస్తూ, కాళహస్తి జమీందారిని ప్రభుత్వం ఎప్పుడు స్వాధీనం చేసుకొంటుందో చెప్పలేనని, అంతవరకు జమీన్‌పంటలు నష్టమైనప్పుడు రైతులు శిస్తురెమిషన్ కొరకు భూముల యజమానులనే కోరవలెననీ అన్నారు. ప్రభుత్వం జమీందారిని స్వాధీనం చేసుకొనంతవరకు యీ విషయములను గురించి బాధ్యత వహించదన్నారు. ఈ సంవత్సరం పంటలు పూర్తిగా నష్టమైపోయిన వనీ, శిస్తురెమిషన్ అవసరమనీ రైతులు మంత్రిగారికి విన్నవించారు.

మంత్రిగారు నరసింగపురంలో ఆర్. బాధమునిరెడ్డి ఎం. ఎల్. ఏ. గారి ఆతిథ్యమును స్వీకరించారు. ఇక్కడ వ్యవసాయ భూములకు మధ్యఉన్న పాంజరు భూములను సేద్యం చేసుకొనుటకు వ్యవసాయకూలీల కివ్వవలసిందని కోరారు. దీనినిసరించి పూర్తి వివరాలను పంపవలసిందని మంత్రిగారు రెవిన్యూ అధికారులకు ఉత్తరువు చేశారు.

అనంతరం మంత్రిగారు తిరుమలవచ్చి యిక్కడనుండి మదనపల్లె వెళ్లారు.

మహాత్మగాంధి ప్రతిమ

హైదరాబాద్ సంస్థానములో స్థాపించుటకు కి అడుగుల ఎత్తున

మద్రాసు, కీల్పాక్ 'ఆర్టు కాసిల్' నందు

ఎం. ఎస్. రాజారాంగారిచే

తయారుచేయబడినది.

హైదరాబాద్, డిప్యూటీ సివిల్ అడ్మినిస్ట్రేటరు, జమ్మికుంట, టౌన్ కమిటీ ప్రెసిడెంటు అయిన శ్రీ వీరాస్వామినాయుడు బి. పి. గారు, ఆర్టిస్టు, శిల్పి అయిన శ్రీ రాజారాం నాగన్నగారికి ఆజ్ఞ ప్రాసిరి. "జమ్మికుంటలో మా టౌన్ కమిటీ వారికొరకు ఆర్డరుయిచ్చిన మహాత్మ గాంధి విగ్రహముయొక్క మాడలును తయారుచేయుటలో మీరు చూపిన అందమగు పవిత్రతనకు మిక్కిలి ప్రశంసించుచున్నాము. ఈ విగ్రహము హైదరాబాద్, పి. డబ్లియు డి మంత్రి అయిన అనరబుల్ నవాబ్ జైనాయార్ జంగ్ బహదూరువారిచే రిపబ్లిక్ దినమున (26-1-50) ఆవిష్కరింపబడును ఈ సంస్థానములో జాతి జనకుని విగ్రహము స్థాపించుట యిదియే మొదటి చలువరాతి ప్రతిమ మీ శిల్పకళా నైపుణ్యము అందరిచేతను తప్పక ప్రశంసింపబడును."

ADS

మెక్లీన్స్

పెరాక్సైడ్ టూత్‌పేస్ట్

దంతములను తెల్లగాను ఆరోగ్యముగాను వుంచును



మీ దంతములు తెల్లగా ఉండాలంటే మీరు పెరాక్సైడ్ టూత్ పేస్ట్ నే. అనగా మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్ట్‌నే వాడాలి. ఇదే బ్రిటను దేశములో మిక్కిలి విరివిగా అమ్ముడవుతున్న టూత్ పేస్ట్. మంచి టూత్ పేస్ట్‌కు ఉండవలసిన లక్షణములన్నియు అనగా దంతములను క్షేమముగాను పరిశుభ్రవంతముగాను ఉంచునటుల ఇది శాస్త్రోక్తముగా తయారు చేయబడినది. ఒక మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్ట్‌ను కొని, ఉదయముపైను రాత్రి సమయము నను వాడుడు.

ML. 5. 50. 1AE.

తెలంగాణాలో అరాచక నిర్మూలనకు కృతనిశ్చయం

హైద్రాబాదు ముఖ్యమంత్రి వెల్లోడీ ప్రకటన: నల్గొండలో కమ్యూనిస్టు ప్రముఖుల అరెస్టు

హైద్రాబాద్, ఫిబ్రవరి 7: తెలంగాణా జిల్లాలలో చెలరేగే అరాచకాన్ని తుదముట్టించటానికి హైదరాబాదు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉన్నదని ముఖ్యమంత్రి ఎం. కె. వెల్లోడి నిన్న కరీంనగర్ జిల్లాలో ఒక గ్రామాభివృద్ధి కేంద్రంలో ప్రసంగిస్తూ చెల్లడించారు.

మహాత్మాగాంధీ చిత్రపటమును ఆవిష్కరిస్తూ వెల్లోడీ ఇంకా ఇల్లన్నారు.

అరాచకం రెచ్చగొట్టే యీ వ్యక్తులు ఏమిపేరు పెట్టుకున్నా నేను లెక్కచెయ్యను. వాకు కావలసినదల్లా వారు అరాచక కారులని మాత్రమే, శాంతి, భద్రతలను రక్షించే యీ దుర్ఘటన ఉద్యమంలో ప్రజలందరి సహకారాన్ని ప్రభుత్వం కోరుతున్నది.

ధాన్యపు లెవీ విధానంవల్ల ప్రజలు కష్టపడుతున్నారని నేను విన్నాను. ఈ విధానంలో ఏమైనా లోపాలుంటే, సరిదిద్దటానికి మార్గం అందోళన చెయ్యటం కాదు; అధికారులను కలవమంటని తమకష్టసుఖాలను చెప్పుకోవాలి.

ఇప్పటి సంస్థానప్రభుత్వం పూర్వ ప్రభుత్వంలాంటిది కాదు. పరిస్థితుల మార్పును గ్రహించి నిజాము భారతిరాజ్యాంగాన్ని ఆమోదించారు. కాని ప్రస్తుత ప్రభుత్వం భారత సంస్థాన శాఖవారిచే కామిషేట్ చేయబడినది. కాని త్వరలో ప్రజాప్రభుత్వం ఏర్పడేందుకు నా ప్రభుత్వం మార్గాన్ని ఏర్పరచగలదని హామీ యిస్తున్నాను.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి, అది కొన్ని ముఖ్య కార్యములను చేయవలసి ఉంటుంది. ప్రజలకు ఆహార, వస్త్ర, నివాసములను, ప్రభుత్వమే ఇవ్వవలసి ఉంటుంది. శాంతిభద్రతలను రక్షించాలికూడాను. ఈ పనులన్నిటినీ చేయాలంటే ప్రజలు చట్ట విధేయులైఉంటేనే ప్రజాప్రభుత్వానికి సాధ్యమవుతుంది.

కనుక ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ప్రజలు దానికి మనఃపూర్వకంగా సహాయపడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను."

మధ్యప్రదేశ్ పోలీసు ముద్దాయిల విడుదల

హైద్రాబాదు, ఫిబ్రవరి 7: మధ్యప్రదేశ్‌కు చెందిన నలుగురు కానిస్టేబిళ్లు నల్గొండజిల్లాలో యెంకడు అనే గ్రామస్థుని హత్య చేశారని, హత్యకు ప్రోత్సహించారని, ఆరోపింపబడిన సందర్భంలో, పేదక్ జిల్లా అడిషనల్ సెషన్సుజడ్జి ఈ కేసును విచారించి పరిణామ పాత్రుడిం దొరకలేదని వారిని నేడు విడుదలచేశారు.

'యెంకడు' కమ్యూనిస్టు అని పై నలుగురు పోలీసులు అనుమానించి అతనినుండి సమాచారం లాగుటకై హింసాప్రయోగం చేశారనీ, తత్ఫలితంగా యెంకడు చనిపోయాడనీ ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు. (స్వ. వి.)

దాడులు: హత్యలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 7: నల్గొండ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు జాయకులు పలువురు అరెస్టుచేయబడ్డారని నేడు అధికారిక్యా తెలిసినది. లెక్కలేని హత్యలకు, బూటీలకు కారకులైన చాకలి లక్ష్మీపతి, కమ్మ అమృతం మొదలైన ప్రముఖులు కూడా పట్టుబడినవారిలో ఉన్నారు.

సాయుధ సంచార పోలీసుదళముల సెక్కవచేయడంవల్లా, స్థానిక ప్రజల సహకారంవల్లా దాదాపు 15 గురు కమ్యూనిస్టులు దొరికారు. జనవరి 31 తో అంతమైన 15 రోజుల్లోను నల్గొండజిల్లాలో 9 భూనీలు జరిగాయని, ఇందులో ఎక్కువ భాగం మిరియాల గూడెం తాలూకాలోనో, దేవరకొండ తాలూకాలోనో జరిగాయని తెలుస్తున్నది. హతులలో ఇద్దరు పటేల్వారీలున్నారు.

కొన్ని నెలలక్రిందట ఎన్. ఎస్. ఆర్. జిల్లా ఇంజనీరు సైగలను 'హత్యచేసిన కమ్యూనిస్టు ముఠాలోవాడని చెప్పబడుతున్న పీతారామయ్యా అనే వానిని నిన్న ఖమ్మం మెట్టులో పోలీసులు పట్టుకున్నారని విగతాము శాను కూడా పట్టుకోటానికి కూడా ప్రయత్నిస్తున్నారని యు. ప్రె. వార్త ఒకటి తెలుపుతున్నది.

నాందేడ్ జిల్లా, గడగాంలో దోపిడీ దార్లు ముఠా ఒకటి పిస్టళ్లు, లాఠీలు పట్టుకుని గత మాసంలో దండెత్తివచ్చినపుడు, గ్రామస్థులు ఏకమై వారి నెదిరించి ఇద్దరిని చంపారనీ, మరొక ముఠాను తరిమికొట్టారనీ తెలుస్తున్నది.

కొత్తగూడెం ప్రాంతంలో గత నెల 29 న సాతానిగూడెంలో శేషరి వెంకటరెడ్డి అను నొకనిని కమ్యూనిస్టులు తుపాకీ ప్రేల్చి చంపారని ఆంధ్ర పత్రిక విలేఖరి వ్రాస్తున్నాడు.

31 వ తేదీ రాత్రి

కి నుండి కమ్యూనిస్టులు వందల కొలది గ్రామస్థులను వెంటబెట్టుకుని బ్యూంపాడు తాలూకా, అసంతారం పైదండెత్తి కొన్నిమిల్లు యజ్ఞ, గొల్లమూడి వెంకట అప్పారావులకు చెందిన 70 పుట్ల ధాన్యం దోచుకున్నారు. పుల్లయ్య గృహాన్ని దగ్ధం చేశారు.

ఈ నెల 6 కటో తేదీన కమ్యూనిస్టులు కొత్తగూడెమునకు 15 మైళ్ళ దూరానగల వెంకన్నపాలెంపైపడి దుడ్డుకూరి నారాయణ అనువానినిగొడ్డలితో నరికి చంపారు. కొన్ని ఇళ్లను దగ్ధంకూడా చేశారు.

కాటూరుగ్రామమునసబు పైకమ్యూనిస్టుల హత్యాప్రయత్నపు కేసు

విజయవాడ అడిషనల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి కోర్టులో విచారణ ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 7: కాటూరు కమ్యూనిస్టు కేసుపై, విజయవాడ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ బి. స. హెచ్. నారాయణమూర్తి సమక్షమున నిన్నటినుండి విచారణ ప్రారంభమయినది.

విజయవాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజస్ట్రేట్ శ్రీ జి. వెంకటేశ్వరరావు, 12-11-49 నాడు తీర్చిన ముద్దాయిలను సెషన్స్‌కోర్టులో విచారణ చేయ తీర్పునిచ్చిరి. 1 వెల్లంకి సుబ్బారావు, 2 నడకుదురు మధుసూదనరావు 3 సుంకర భట్టాధిరామయ్య 4 రావులపల్లి కోటేశ్వరరావు 5. నార్ల గోపాలకృష్ణయ్య 6 నార్ల లింగయ్య 7 నార్ల వెంకట జనార్దనరావు 8 నాగెళ్ళ జానకిరామయ్య 9. నాగెళ్ళ వెంకటరామయ్య 10 వెల్లంకి సరసింహారావు 11 తుడ్డుగంటి పూర్ణచంద్రరావు ముద్దాయిలు లందరును 4-5-48 నాడు, లావుపాటి కర్రలనుధరించి, కాటూరు గ్రామమునసబు వెల్లంకి వెంకట కుటుంబయ్యను కొట్టి చంపుటకు, నాదెళ్ళ కుటుంబయ్యను కొట్టుటకు అక్రమ సంఘముగా ఏర్పడిరనియును ముద్దాయి లందరును వెల్లంకి వెంకట కుటుంబయ్యను చంపుటకై కర్రలతో కొట్టినట్లు ప్రత్యక్ష సాక్ష్యము కనుబడుచున్నదనియును; ఐదవ ముద్దాయి, గుడివాడ పత్యానందం, వల్లూరు వెంకయ్యలను గాయపరచెననియును; ఆరవ ముద్దాయి పత్యానందంను కొట్టెననియు- అభియోగములు, స్పెషల్ సెండ్ క్లాస్ మేజస్ట్రేట్ కోర్టులో చేయబడెను.

మొదటి సాక్షి కాటూరుగ్రామ మునసబు వెల్లంకి వెంకటకుటుంబయ్య, సాక్ష్యములో, తనకు ఏ రాజకీయ కక్షతో సంబంధము లేదనెను. కాటూరులో నూటికి 80 మంది కమ్యూనిస్టులు. వీరి ప్రభుత్వ వ్యతిరేక చర్యలను గురించి, తాను, పోలీసువారికి నివేదికలను పంపుచుండెడివాడను. అట్లు పంపవలసిందని ప్రభుత్వము గ్రామ మునసబైన తనను కోరినది. ఫిబ్రవరి 1947 లో తను మరొక గ్రామమునుంచి, కాటూరులోనున్న తన పినతండ్రుడు హనుమంతరావుకు ఒక ఉత్తరము వ్రాసెను. అందులో, కడియాల గోపాలరావుఅను ప్రచ్ఛన్న కమ్యూనిస్టు కాటూరులోనున్నట్లు తనకు తెలిసినదని, అతని ఉనికి వివరములను వెంటనే తనకు తెలుపవలెనని వ్రాసెను. ఆ ఉత్తరమును కమ్యూనిస్టులు దొంగలించిరి. ఉత్తరపు ప్రతులను కమ్యూనిస్టులు గోడలపై అతికించి, తనను చంపెదనని ప్రకటనలు చేసిరి. ఆ విషయమై వెంటనే తను పోలీసులకు రిపోర్టును పంపెను. 25 ఏప్రిల్ 1948 నాడు, ప్రభుత్వ ధాన్యసేకరణ నడగింపవలెనని ఊరిలో ఒక ప్రయత్నము పొడ మూపెను. నాటి సాయంత్రము ఒక మీటింగ్ జరుగునని మూడవ ముద్దాయి, 'బూర' లో అరచుచు ప్రకటించెను. వెంటనే తన తండ్రి బ్రహ్మయ్య ఈ విషయమును సూజీపీకు సబ్ డివిజనల్ మేజస్ట్రేట్‌కు తెలియజేసెను. సాయంత్రము, సబ్ డివిజనల్ మేజస్ట్రేటు, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ దాదాపు 200 సైనికులతో కాటూరుకు వచ్చిరి. వీరినిచూచి, అప్పుడు ఊరేగుచున్న కమ్యూనిస్టులు చెదిరిపోయిరి. మరుసాడు ధాన్యసేకణ ఆరంభించెను. 7, 8, 9 ముద్దాయిలనుండి, వెల్లంకి వెంకటరత్నం, వి. రామశేషయ్యనుండి, తన సహాయముతో ధాన్యము సేకరింపబడెను. సేకరణకై వచ్చిన డిప్యూటీ కలెక్టర్ మొదలైనవారికి, తను నాదెళ్ల కుటుంబయ్య ఆతిథ్యమిచ్చి, వారికి, సౌకర్యములను కలుగజేసిరి. కుటుంబయ్య, డిప్యూటీ కలెక్టర్‌కు కమ్యూనిస్టు ఇండ్లను చూపెను. ఏప్రిల్ 29 నాడు డిప్యూటీ కలెక్టర్ వెళ్లిపోయెను. అంత ఏడవముద్దాయిఇంట, ముద్దాయిలందరును సమావేశమై, తనను చంపివేయ నిశ్చయించిరి. ఈ విషయమును తను అప్పుడు కలవపాములలో నున్న డిప్యూటీ కలెక్టర్‌కు తెలియజేసెను. 3-5-48 నాడు కోదండరామయ్య అను గ్రామస్థునిఇంట దొంగతనము చేసినట్లు ఫిర్యాదురాగా, తాను పోలీసులకు తెలియజేసెను. పోలీసులు వచ్చి తనను విచారించి తెలియజేయమనిరి. భాసిం అను ఒకతడ్డరి దొంగయని అనుమానింపబడుటచే, తడ్డరి వారి గుడిసెలను చూడ, తను 4-5-48 నాడు బయలుదేరెను. తనవెంట మో తాడు లు పబ్బారి వెంకయ్య, రామశెట్టి రామయోగి, కట్టి గుడివాడ పత్యానందం, భాసింకూడా ఉండెను. దోవలో ఏడవముద్దాయి అరుసలపై ముద్దాయిలందరును కూర్చునియుండి తననుచూచి గుసగలాడుచూ, నవ్వుకొనిరి. తను అచటనున్న నార్లవారి చెరువుగట్టు వద్దకు చేరెను. అంత అక్కడికి ముద్దాయిలు కర్రలతో వచ్చి తనను కొట్టబోగా, తను చేరువనేఉన్న పందిటిలోనికిపోగా, వారు అచటికివచ్చి కర్రలతో పొడిచి, కొట్టి పడవేసిరి తలకు చేతులకు గాయములయ్యెను. రక్తము కారెను. తను పడిపోయెను.

ముద్దాయిలకరపు న్యాయవాదుల ప్రశ్నలకు వెల్లంకి వెంకట కుటుంబయ్య ఇట్లు సమాధాన మిచ్చెను. కాటూరులో 1940 నుండి కమ్యూనిస్టుపార్టీ ఉన్నది. తను ఆ పార్టీకి వ్యతిరేకి. అంతియే గాని వ్యక్తిగత విద్వేషములు లేవు. తను 1925 నుండి 1945 స్థానిక సహకార సంఘమునకు అధ్యక్షుడుగా నుండెను. 1945 లో అధ్యక్షుపదవికై తను పోటీ చేయలేదు. వెల్లంకి గంగారావు అనువ్యక్తి అధ్యక్షుడుగా ఎన్నుకొనబడెను. ఒకటవ ముద్దాయి కార్యదర్శిగా ఎన్నుకొన బడెనేమో తనకు తెలియదు. స్థానిక కోపరేటివ్ స్టోర్‌కుకూడా తను 1945 వరకు అధ్యక్షుడుగా నుండెను. కాని 1945 లో ఎనిమిదవ ముద్దాయి, అధ్యక్షుడుగా ఎన్నుకొనబడెను. ఎనిమిదవ ముద్దాయి వెనుకటి అజాయతవ్యయములలో పొరపాట్లుచేయబడినవనిడిప్యూటీరిజిస్ట్రార్‌కుఫిర్యాదుచేసెను. అంత తనవుండి రూ. 800 స్టోర్‌కు చేరవలెనని తీర్పు ఇవ్వబడెను. రూ. 2000 చేరవలెనని అసలు ఫిర్యాదులో కలదు. తను అప్పీలు చేసుకోగా రూ 800 ను రూ. 180 కి తగ్గించుచూ తీర్పు ఇవ్వబడెను.

కాటూరులో నార్లవారివి 20 కుటుంబములున్నవి. వారిలో కొన్ని వ్యవహార సంబంధమైన కలతలున్నవి. కాని కొంతకాలమైన తర్వాత తనకు నార్ల రామలింగయ్యకు ఇష్టము కుదిరెను. 1946 లో జరిగిన ఎన్నికలలో రామలింగయ్య కాంగ్రెసుకై పని చేసెను. తను కాంగ్రెసుకు ఓటు నిచ్చెను. ఐదవ, ఏడవ ముద్దాయిలు కమ్యూనిస్టు పార్టీకై, ఆ ఎన్నికలలో పనిచేసిరి. నార్ల రామలింగయ్య 30-5-49 నాడు హత్య చేయబడెను.

ఫిబ్రవరి 1949 లో పదవ ముద్దాయి, కాంగ్రెసువర్కర్ల సంఘముపేర మానవీయ శ్రీ కల్లూరి చంద్రమౌళిని కాటూరున కావ్యానించి, గాంధీజీ విగ్రహము నావిష్కరింప జేసెను. అప్పటికి కమ్యూనిస్టుపార్టి నిషేధింపబడియుండలేదు.

తదుపరి ఎనిగళ్ల పిచ్చయ్య పాత్ర మిచ్చుచూ, వెల్లంకి వెంకట కుటుంబయ్యను కొట్టుచున్నపుడు తను నార్లవారి చెరువులో గేదెలను కడుగుకొనుచుంటినని తెలిపెను. ముద్దాయిలు వెంకటకుటుంబయ్యగారిని వెట్టి వారిని కొట్టుటను తనుచూచెను. వెట్టివారు పారిపోయిరి. ముద్దాయిలందరును, వెంకట కుటుంబయ్యచుట్టునుచేరి కర్రలతో కొట్టుట పొడుచుట తనకు కనబడుచునే యుండెను. దెబ్బలశబ్దమునినబడెను. ఇంతలో వెల్లంకి భద్రయ్య 'చంపుతారేమిట్రా' అని కేకలు వేసుకొనుచూ వచ్చెను. అప్పటి వరకు ముద్దాయిలు కొట్టుచునేయుండిరి. ఆ తర్వాత భద్రయ్య మొదలైనవారు వెంకటకుటుంబయ్యను మోసుకొని పోయిరి.

పిచ్చయ్య ఇంకనూ - తను కమ్యూనిస్టుగాని కాంగ్రెసువాడిగాని కాదని తెల్పెను. తను వ్యవసాయముచేసుకొనువాడు. ముద్దాయిలు, వెంకటకుటుంబయ్య - ఒకరినొకరు శత్రువులుగా భావించుచుండిరి. వెంకట కుటుంబయ్య కమ్యూనిస్టులకు వ్యతిరేకముగా ప్రభుత్వముతో సహకరించుచుండెనని, ముద్దాయిలకు కోపముగనేయున్నదని పిచ్చయ్య సాక్ష్యమిచ్చెను.

ఆ తర్వాత నాదెళ్ళ కుటుంబయ్య సాక్ష్యమిచ్చుచూ తను ఏడవముద్దాయి ప్రక్క ఇంటివాడనని తెల్పెను 29-4-48 నాడు ఏడవముద్దాయి ఇంటినుండి మునసబును చంపివేయదలపెట్టినట్లు తనకువిన వచ్చెను. తను ఆ విషయమును మునసబు వెల్లంకి వెంకటకుటుంబయ్యకు తెల్పెను. తను కాంగ్రెసులోనున్నాడు. అందువల్ల ముద్దాయిలు తనపట్ల అసంతృప్తులుగానుండిరి. 4-5-48 నాడు సాయంత్రం రిగంటలకు తను గేదెలతోలుకొని వచ్చుచూ, శివాలయం చేరువకు వచ్చెను. అచట, 2, 8, 9 ముద్దాయిలు తప్ప మిగిలిన ముద్దాయిలుండిరి. తనను చూచి, పదవ ముద్దాయి "వాడుచచ్చాడు. వీడి కాళ్లను విరగకొట్టండి"అని అరచెను. ఒకటవ ముద్దాయి తిట్టుచూ "పి. ఐ. డి. పని చేస్తావుట్రా" అని పైకి వచ్చెను. ముద్దాయి లందరునువచ్చి తనను కొట్టిరి. తను హోంగార్డు దళములో నున్నాడు. 1947 లో స్వాతంత్ర్యదినము నాడు, తాలూకా కాంగ్రెసువారు తనకు, పదవ ముద్దాయి "జైహింద్" పతకములను ఇచ్చి బహూకరించిరి.

కుటుంబయ్య అంతవరకు చెప్పినతర్వాత కోర్టు మరునాటికి వాయిదా వేయబడెను. తిరిగి కుటుంబయ్య విచారింపబడును.

ప్రభుత్వము తరపున శ్రీ కపిల చిన వెంకటరావు, ముద్దాయిల తరపున శ్రీయుతులు బొల్లిన నారాయణస్వామినాయుడు, పొన్నం వీరరాఘవయ్య, మామిళ్లపల్లి మునవాళ్లాచార్యులు, పోట్నన సత్యనారాయణ, త్రిపురనేని విశ్వనాథం వాదించుచున్నారు.

ఇండియా పాకిస్థాన్ల వ్యాపారప్రతిష్టంభన

వివిధాంశాలపైసమీక్ష: భారత ప్రభుత్వ 'శ్వేతపత్ర' ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ప్రవర్తిల్లుతున్న వర్తక సంబంధాలు, ఈ విషయంలో ఈ రెండు రాజ్యాలు చేసుకొన్న ఒడంబడికల చరిత్ర, ఈ ఒడంబడికలను పాకిస్థాన్ భగ్నం చేసివైనం-వీటిని గూర్చి భారత ప్రభుత్వం నేడు ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించింది.

అసలు ఏ ఒప్పందాలు జరక్కముందు అమలులో వున్న యథాస్థితి సమాధానాలను జేళవిభజన అనంతరం పాకిస్థాన్ రాష్ట్రాలలో ఒకటైన సింధురాష్ట్రం ఏ విధంగా భగ్నం చేసింది, ఏ విధంగా మామూలుగా ఇటుఅటు పోవలసిన సరుకుల మీద ఆంక్షలు విధించింది. ఆఖరికి 1948 ఏప్రిల్‌లో జరిగిన అంతరధిని వేళ సమావేశంలో ఇండియా ఏ విధంగా దీర్ఘకాలిక సమాధానాలు ఏర్పడకముందు ఈ యథాస్థితి సమాధానాన్ని పొడిగించవలసిందిగా కోరిందీ వివరిస్తూ ఆ సమావేశంనాడు నియమించిన ఆర్థిక సంఘంవారి సూచనలను పురస్కరించుకొని ఈ రెండుదేశాలు ఒక యేర్పాటుకు అంగీకరించాయి. ఈ యేర్పాట్లమూలంగా అటు పాకిస్థాన్‌కు, ఇటు ఇండియాకు కావలసిన కొన్ని ముఖ్యావసరవస్తువుల సరఫరా విషయంలో ఎటువంటినిర్బంధంపనికిరాదని అంగీకరించబడింది అని ఈ శ్వేతపత్రం వివరిస్తున్నది.

1948 మే నెలలో ఇంకో అంతరధిని వేళ సభ జరిగింది. ఈ సమావేశంలో చేసుకొన్న ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ కొన్ని అవసర వస్తువులతోపాటు ఇండియాకు జనపనారను ఎగుమతిచేసేటట్లున్నూ ఇతర దేశాలతో పాకిస్థాన్ సాగిస్తున్న జనపనార వ్యాపారంలో ఇండియా పోటీ లేకుండా చూచేటటున్నూ, పాకిస్థాన్‌కు ఉప్పు ఎగుమతిచేసేటట్లున్నూ, ఏర్పాట్లు జరగాయిగాని, పాకిస్థాన్ తరువాత పెట్టిన ఇబ్బందులవల్ల ఈ ఒడంబడికను 1948 డిసెంబరులో తిరుగా పరిష్కరింపవలసి వచ్చింది. అయినా పాకిస్థాన్ ఇండియాను ఇబ్బందులు పెట్టడం మానలేదు.

ఇండియా ఈ విధంగా అల్పకాలికా సమాధానాలు చేసుకుంటూ, దీర్ఘకాలికమైన ఏర్పాట్లకోసం ప్రయత్నాలు చేస్తూనేవుంది. ఆఖరికి 1949 ఏప్రిల్‌లో భారత వాణిజ్యమంత్రికి, పాకిస్థాన్ ఆర్థిక మంత్రికిమధ్య జరిగిన సంప్రదింపులు ఫలించి, ఇరు రాజ్యాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది ఈ ఒప్పందాన్ని పురస్కరించుకొని ఇండియా తాను ఎగుమతిచేసిన వస్తువుల మీద విధించిన ఎక్సైజు సుంకాలను పాకిస్థాన్‌కు రిబేటు ఇవ్వడానికిన్నీ, పాకిస్థాన్ కొన్ని ఎగుమతి పన్నులను తగ్గించడానికిన్నీ అంగీకరించాయి.

కాని ఈ ఒప్పందంలో జనుము ప్రత్తి మొదలైన వాటి ఉత్పత్తి విషయమై సమగ్రంగా వున్న కొన్ని అంశాలను పాకిస్థాన్ అంగీకరించ లేక పోయింది. అంటే ఇండియాతో దీర్ఘకాలిక సమాధానం ఏర్పాటు చేసుకోవాలన్న ఉద్దేశం పాకిస్థాన్‌కు లేదని స్పష్టమైంది. అందువల్ల తిరిగి 1949 జూన్‌లో కొత్త ఒప్పందం కోసం సమాలోచనలు జరగడం, ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది.

ఈ ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు పంపవలసిన బొగ్గును సరఫరా చేయడానికి ఇండియా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. కాని పాకిస్థాన్ ఇండియా నుంచి దిగుమతి చేసుకోవలసిన నూలు వస్త్రాలను హద్దుల్లో పెడుతూవచ్చింది. ఇండియానుంచి కరాచీకి పంపిన నూలు వస్త్రాలు అట్లాగే మురిగిపోయినాయి. ఇతర దేశాల వస్త్రాలను మెరుగుగాను, ఇండియా వస్త్రాలను నీచంగానూ చూడటం ప్రారంభమైంది. అంటే, ఇండియా వస్త్రాలను పాకిస్థాన్ బహిష్కరించిందన్నమాట.

రూపాయి మారకం చట్టంలో వచ్చిన మార్పులవల్ల ఈ పరిస్థితి ఆధ్వాన్నమై పోయింది పాకిస్థాన్ తన రూపాయి విలువ తగ్గించకపోవడం, ఇండియా తగ్గించడం, జనపనార ఖరీదును పెంచి పారవేసాయి. వర్తకం సుష్ఠుగా జరగాలీ అంటే పాకిస్థాన్ జనపనార ధరఅన్నా తగ్గాలి, లేదా రెండు రూపాయిల మారకం రేటన్నా మారాలి. కాని పాకిస్థాన్ అట్లాగూ చేయక, ఇట్లాగూ చేయక, మామూలుగా ఏదోవిధంగా జరుగుతూవున్న జనపనార వ్యాపారాన్ని, దానికి కనిష్టప్రమాణ మూల్యాన్ని నిర్ణయించి అరికట్టింది. వీటి అన్నింటివల్లా ఇండియాకు పాకిస్థాన్‌కు మధ్య ఒక్క బొగ్గు విషయంలో తప్ప తక్కిన అన్ని వస్తువుల విషయంలోనూ వ్యాపారం స్తంభించి పోయింది.

పోతే, ఇండియాలో కొత్తగా జనపనారను పాకిస్థాన్‌లో కొనే సావకాశం లేకపోయినా, పూర్వమే కొని డబ్బు గూడా చెల్లించివున్న సరుకును విడుదల చేస్తుందా అంటే, పాకిస్థాన్ ఆ సరుకు గూడా రాకుండా అరికట్టింది. వర్తకులు ఇండియాప్రభుత్వమూ చేసిన విజ్ఞప్తులు గూడా పనికిరాకుండా పోయినాయి. ఈ విషయాన్ని పరిష్కర్తృత్వానికి కదులుదామని గూడా ఇండియా సూచించింది. అయినా జనము విడుదల కాలేదు.

ఈ తతంగంఅంతా ఒకమూల జరుగుతూనే వుండగా, పాకిస్థాన్ అసలు మనస్సును బయటపెట్టే సంఘటన ఒకటి జరిగింది. అస్సాంనుంచి కలకత్తా తూర్పు పాకిస్థాన్‌నుండా జనపనార వస్తూవుంటే, దాన్నిగూడా ఈ పాకిస్థాన్ అరికట్టింది. అంటే ఏరకంగానైనా ఇండియా జనపనార పరిశ్రమను దెబ్బకొట్టాలని పాకిస్థాన్ చూస్తున్నట్లు ఇందువల్ల వ్యక్తమౌతున్నది.

వీటి అన్నింటివల్ల తేలుతున్నది ఏమంటే, పాకిస్థాన్ ఇండియా నుంచి బొగ్గుతుమాత్రం తెప్పించుకుంటూ, తక్కిన వ్యాపారాన్నంతా స్థంభింప జేద్దామని చూస్తున్నది. అందువల్ల పాకిస్థాన్‌కు తాను బొగ్గు ఎగుమతిచేయడంవల్ల కలిగే ప్రయోజనం ఏమీ లేదని ఇండియాప్రభుత్వం నిశ్చయించుకొన్నది. అట్లాఅని ఇండియా ప్రకటించింది.

అయినా పాకిస్థాన్ ఇండియాతో సవ్యంగా తిరిగి వ్యాపారానికి దిగితే, బొగ్గును తిరుగా తాను ఎగుమతి చేయగలనని పాకిస్థాన్‌కు ఇండియా హామీ ఇచ్చింది.

రేడియో ప్రోగ్రాములు

ఫిబ్రవరి 11 శనివారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 రామా శారద పాట. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 ఉదయసంగీతం (రి). 8-20 (బి) వలె. మ॥ 1 (బి) వలె. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు. 4-30 పాశ్చాత్య సంగీతం (రి). సా॥ 5-30 భాగీరథీ నరసింహన్ వీణ. 6 ఆంగ్లమున వార్తలు. 6-20 జి. ఎ. నటరాజయ్యర్. 7 ఎ. పద్మ; ఎ సుమతి. 7-30 గీతమంజరి (రి). 7-45 ఎస్. వి. వసంతకోకిలం పాట. 9 ఆంగ్లమునవార్తలు. 9-15 ఆంగ్ల ప్రసంగం. 9-30 (బి) వలె. 10 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు. 7-15 ఎస్. జి. కిట్టప్ప రికార్డులు. 7-45 (ఎ) వలె. 8-30 బాలానందం నిర్వహణ -వ్యాపతి కామేశ్వరి. మ॥ 1 మహిళామండలి పుట్టుపూర్వోత్తరాలు ముఖలింగేశ్వరం ప్రసంగం. ఎం. సత్యవతి కట్టుపనికి సూచనలు వి. సుబ్బలక్ష్మి. 1-30 (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు. సా॥ 5-30 (ఎ) వలె. 6-20 సాయంసంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రపంచరాజ్యాలూటాలు. అమెరికన్ రాజ్యాలు ప్రసంగం ఆర్. కె. రాములింగారెడ్డి. 7 తెలుగునవార్తలు. 7-15 ఆరోగ్యసాధన పరిసర శుభ్రత డాక్టరుగారి ప్రసంగం. 7-45 (ఎ) వలె. 9-30 రాధ జయలక్ష్మి (రి).

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు. 7-15 బి. ఎస్. రాజయ్యంగార్ (రి). 7-30 చెరుకుపల్లి సత్యనారాయణశాస్త్రి వేణువు. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 క్రోకిలలోరి పాటలు (రి). 8-30 రాచపూడి సీతాపతిరావు పాట. మ॥ 1-0 తారాపథం (రి). 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు. 1-50 తెలుగున వార్తలు. 4-0 బొమ్మరిల్లు రూన్సిరాణి జాటిక, అజాటికవులు కళ, శాతయ్య కాశీ ప్రయాణం రూపకము. సా॥ 5-30 చెరుకుపల్లి సత్యనారాయణశాస్త్రి. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 గీతమంజరి (రి) సూర్యకుమారి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తెలుగున వార్తలు. 7-30 ఉభయకుశలోపరి. 7-45 మద్రాస్ వలె. 9-0 ఆంగ్లమున వార్తలు. 9-30 గానవుధ (రి).

హైదరాబాద్

ఉ॥ 7-30 సెహనాయ్ (రి). 7-45 అరిఫ్‌రవూఫ్ ఘజల్. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-20 విజయలక్ష్మి జయరామ్ పాట. 8-50 తెలుగున వార్తలు. 9-15 జీవన్ బేగం తుమ్రీ ఘజల్. మ॥ 12-30 అంధేరీ (రి). 1-30 ఆంగ్లమున వార్తలు. 1-50 తెలుగున వార్తలు (ఎ. బి. ఆర్. రిలే). సా॥ 5-0 బి శంకరరావు ఖయాల్ పూరియా. 5-10 జీవన్ బేగం తుమ్రీ ఘజల్. 5-25 అరిఫ్‌రవూఫ్ దాద్రా. 5-35 జీవన్ బేగం తుమ్రీ ఘజల్. 6-30 గ్రామజగత్తు, అధికాహారోత్పత్తి ట్రాక్టర్లు ప్రసంగం. పదాలు జి. సూర్యం. 7-0 తెలుగున వార్తలు (ఎ. బి. ఆర్. రిలే). 7-50 అరిఫ్‌రవూఫ్ గీత్ ఘజల్. 8-30 జీవన్ బేగం దాద్రా భజన్. 8-45 కర్నాటక సంగీతం.



మద్రాసు వెల్లింగ్టన్‌లో రోజూ 3 ఆటలు

మ॥ 2-45, సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు.

వెల్లింగ్టన్‌వద్ద ప్రతిరోజు ఉ॥ 9 గం॥లు, మ॥ 12 గం॥ల మధ్య హెచ్చు రెండు తరగతులకు రిజర్వేషన్ చేసుకొనవచ్చును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras